



# కరీంనగర్ వార్త

**కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల**

శుక్రవారం 12, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు



6లో

## డీఈవో తొలగింపు

# అంతర్యమేమిటో!

## నూతన డీఈవోగా మొండయ్య

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త

మొన్న కరీంనగర్ మున్సిపాలిటీ,నేడు విద్యాశాఖ. ఇలా కరీంనగర్ జిల్లాలో అధికారుల మధ్య విబేధాలు తారస్థాయికి చేరినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. 22జూలై 2025న కరీంనగర్ డీఈవోగా(డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్) చైతన్య జైనీనీ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.ఆమె బాధ్యతలు స్వీకరించి,సరిగ్గా రెండు నెలలు పూర్తికాకముందే 30 రోజులు సెలవుల్లో వెళ్ళడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సాధారణంగా ఏ అధికారి అయిన సెలవుల్లో వెళ్తే ఆ అధికారి వచ్చే వరకు అర్హులైన మరో ఉద్యోగికి ఇంచార్జి బాధ్యతలు అప్పగిస్తారు..కానీ కరీంనగర్ జిల్లా విద్యా శాఖ అధికారి సెలవు పెట్టడంతో ఏకంగా ఆ అధికారి స్థానంలో వేరే అధికారికి పోస్టింగ్ ఇస్తూ గురువారం ఉత్తర్వులు వెలువడటం విశేషం..నూతన డీఈవోగా శ్రీరామ్ మొండయ్యను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు..జిల్లా అధికారుల మధ్య విభేదాల కారణంగానే గత డీఈవో సెలవులపై వెళ్లినట్లు జిల్లా విద్యాశాఖలో ఆరోపణలు ఉన్నాయి..ఈ విషయంపై విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు స్పందిస్తే ఏం అవుతుందో ఏమో అని ఆందోళనలో ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి..ఏది ఏమైనప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారిని రెండు నెలలు గడవక ముందే విధుల నుంచి తప్పించి,నూతన విద్యాధికారిని నియమించడంపై అనేక అనుమానాలు విద్యాశాఖలో వ్యక్తం అవుతున్నాయి..ఈ విషయంపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి...

# చత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్..



2లో

కేంద్ర కమిటీ సభ్యుడితో పాటు 10మంది మావోయిస్టుల మృతి.. ఇద్దరు పోలీసులకు తీవ్ర గాయాలు.. విమానంలో రాయపూర్‌కు తరలింపు..

చిగురుమామిడి, ప్రభాత వార్త: సైదాపూర్ మండలం ఆకునూరు గ్రామంలో కేజీబీవి పాఠశాలలో 90 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డార్మెంటరీ హాల్, భవన మరమత్తులు, మురికి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన 5 లక్షల రూపాయల తో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం రోజున ప్రారంభించారు. అనంతరం మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశారు. వేంకటేశ్వర్లపల్లి లో 5 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ప్రారంభించారు.బూడిదపల్లిలో 5 లక్షల రూపాయల వ్యయంతో ఓపెన్ జిమ్ ప్రారంభం 12 లక్షల రూపాయల వ్యయంతో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.

## యూరియా కొరతకు

# కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత



2లో

మంత్రి పొన్నం ప్రభాకర్





# మెటా ఫండ్ పేరిట భారీ మోసం

**నలుగురు నిందితులు అరెస్ట్**

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాలో ఖిమెటా ఫండ్‌ఖి అనే నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ కంపెనీ పేరుతో ప్రజలను మోసగించిన కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వివరాలను మీడియాకు ప్రకటన రూపంలో విడుదల చేశారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి కోసం గాలిస్తున్నట్లు పేర్కొన్నారు.

3లో



# విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి

**పేదలకు నాణ్యమైన విద్య స్వచ్ఛంద సంస్థల సహకారం సంతోషకరం.. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

మంథని ప్రభాతవార్త : మంథని ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి చేస్తామని రాష్ట్ర ఐ.టిశాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. గురువారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు.మంథని మున్సిపాలిటీలో రూ.80 లక్షలతో నిర్మించనున్న నూతన ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. పట్టణంలో ఎంపిపిఎస్ బాలికల పాఠశాలలో టీచ్ ఫర్ చేంజ్ (మంచు లక్ష్మి ఫౌండేషన్) ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులను ప్రారంభించారు.

2లో

# సొంతగూటికి

## విఆర్‌వో.. విఆర్‌ఏలు.. రిలీవ్



**రాష్ట్ర వ్యాప్తంగా 5100 మంది తిరిగి రెవెన్యూలోకి వచ్చారు..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ శాఖలో ఆనాడు అవినీతి రాజ్యమేలుతుందని గ్రామంలోని భూ సరిహద్దులు తప్పల తడకలుగా మారిపోతున్నాయని భావించిన అప్పటి తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలన్న సంకల్పంతో మొదట 2020 సెప్టెంబర్‌లో విఆర్‌వో వ్యవస్థను రద్దు చేసి, గ్రామాల నుండి బయటకు వారి ఉద్యోగ ధర్మాలను విధులు నిర్వర్తించకుండా తీసుకువచ్చిన ప్రభుత్వం విడుదలైన 16వేల మందిని ఎక్కడ వారిని అలాట్ చేయాలో.. సరియైన పొంతనలు కలిసిరాకపోవడంతో 2022 వరకు విఆర్‌వోలు ఖాళీగా ఉండిపోయారు.

2లో

### సొంతగూటికి వీఆర్వో..

# వీఆర్ఏలు.. రిలీవ్

**రాష్ట్ర వ్యాప్తంగా 5100 మంది తిరిగి రెవెన్యూలోకి వచ్చారు..**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ శాఖలో ఆనాడు అవినీతి రాజ్యమేలుతుందని గ్రామంలోని భూ సరిహద్దులు తప్పుల తడకలుగా మారిపోతున్నాయని భావించిన అప్పటి తెలంగాణ బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలన్న సంకల్పంతో మొదట 2020 సెప్టెంబర్‌లో వీఆర్వో వ్యవస్థను రద్దు చేసి, గ్రామాల నుండి బయటకు వారి ఉద్యోగ ధర్మాలను విధులు నిర్వర్తించకుండా తీసుకువచ్చిన ప్రభుత్వం విడుదలైన 16వేల మందిని ఎక్కడ వారిని అలాట్ చేయాలో.. సరియైన పొంతనలు కలిసిరాకపోవడంతో 2022 వరకు వీఆర్వోలు ఖాళీగా ఉండిపోయారు. ఆ తదుపరి ప్రభుత్వంలోని అన్ని ప్రభుత్వ శాఖలలో వీఆర్వోల అభీష్టం మేరకు వారికి ఉన్న పరపతిల మేరకు ఎక్కడిక్కడ అన్ని జిల్లాల పరిధిలో ఖాళీగా ఉన్న శాఖల్లో వారు జాయిన్ అయిపోయి, విధులు నిర్వర్తిస్తున్నారు. అప్పుడు అదే తరుణంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 ఆగష్టు 9న వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేస్తూ వారిని ఉద్యోగాలను రెగ్యూలర్ చేస్తూ అనేక ప్రభుత్వ శాఖలలో అటెండర్లుగా, రికార్డు అసిస్టెంట్లుగా వారిని బదిలీలు చేసారు. ఇలా సాగిపోతున్న తరుణం లో 2024 డిసెంబర్‌లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేస్తూ, రద్దు అయిపోయిన వీఆర్ఏ, వీఆర్వోలను తిరిగి గ్రామాలలో పున: రుద్ధరించి, భూ సమస్యల పరిష్కారానికి భూ భారతిని పారదర్శకంగా అమలు చేసేందుకు ప్రభుత్వం తిరిగి అప్పుడు గ్రామాలు విడిచి వెళ్ళిపోయిన వీఆర్ఏ, వీఆర్వోలు తిరిగి సొంతగూళ్లకు తిరిగిరావాలని, దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన ఆధేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 5100మంది పైచిలుకు వీఆర్వో లు, వీఆర్ఏలు తొమ్మిదోవ తేదిన విధుల నుండి తొలగిపోవుటకు దరఖాస్తు చేసుకుని, 11వ తేది గురువారం నాడు 5100మంది వివిధ ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న వారు విధుల నుండి విడుదలై, 12వ తేది శుక్రవారం నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పరిపాలన అధికారులుగా బాధ్యతలు చేపట్టనున్నారు. దీనితో తిరిగి పాత వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ పున:రుద్ధరించడం జరిగింది. దీనితో పూర్వపు వీఆర్వో వ్యవస్థ గ్రామాలలో పాలన కొనసాగనుంది. ఇది ఇలా ఉండగా ఇంతకాలం హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో వార్డు ఆఫీసర్లుగా పనిచేసిన పలువురు వీఆర్వో, వీఆర్ఏలు హుజురాబాద్‌లో 22మంది, జమ్మికుంటలో 23మంది విధుల నుండి విడుదల కాగా, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సుమారు 200పైచిలుకు మంది తిరిగి గ్రామ పాలనాధికారులుగా సొంతగూటికి వెళ్లిపోయారు.

**వార్డు అధికారుల బదిలీలతో.. ఇక పురపాలన సాగేనా..?**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వ సర్వేలను ఇంటి, ఆస్తి, నల్ల పన్నులను వసూలు చేసే వార్డు అధికారులను రాష్ట్ర ప్రభుత్వం వారి మాతృసంస్థలకు బదిలీ చేయడంతో హుజురాబాద్ డివిజన్‌లోని హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలో పరిపాలన కుంటుపడే పరిస్థితి నెలకొంది. గతంలో రెవెన్యూ శాఖలో ఉన్న వీఆర్ఏలను అప్పుడు ప్రభుత్వం రద్దు చేసి, వివిధ ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేసారు. ఇందులో భాగంగా పలువురు వీఆర్ఏలను మున్సిపాల్ శాఖకు బదిలీ చేయగా, వార్డు ఆఫీసర్లుగా ఇంతకాలం విధులు నిర్వర్తించారు. కొత్త ప్రభుత్వం తిరిగి వీఆర్ఏ వ్యవస్థను రూపొందించండంతో వివిధ శాఖలో సర్దుబాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం తిరిగి మాతృశాఖకు రావాలని ప్రభుత్వం అధేశాలను జారీ చేసింది. దీనితో హుజురాబాద్ మున్సిపాలిటీలో 20మంది, జమ్మికుంట మున్సిపాలిటీలో 23మంది మాతృశాఖకు బదిలీ అయ్యారు. దీనితో మున్సిపాలిటీల వార్డు స్థాయిలో వార్డు ఆఫీసర్ల ద్వారా అమలవుతున్న సంక్షేమ కార్యాక్రమాలు ఒక్కసారిగా కుంటుపడే ప్రమాదం ఏర్పడింది. ఇంతకాలం ఒక్కొక్క వార్డుకు ఒక్కో అధికారి ఉండడం వల్ల పనులు సులభంగా సాగిపోయాయి. ఇప్పుడు ఒక వార్డు ఆఫీసర్‌కు మూడు వార్డులు అప్పగించే ప్రమాదం పొంచిఉంది. దీనితో ఉన్న అధికారులతో పనిభారం పెరిగే అవకాశం ఉందని, ఇక నుండి సర్వేలు, రిపోర్టులు ఆస్తి, ఇంటిపన్నులు వసూలు కార్యక్రమాలు ఉన్నవారు చేయవల్సి వస్తుండడంతో అభివృద్ది కుంటుపడే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. వార్డు అధికారుల స్థానంలో వెనువెంటనే ప్రభుత్వం ఒప్పంద ప్రాతిపదికన అర్హులైన నిరుద్యోగ యువతి, యువకులను నియమిస్తే.. మున్సిపాలిటీలలో పాలన గాడిలో పడే అవకాశం ఉంటుంది. లేనిపక్షంలో మున్సిపల్ వ్యవస్థ అంత చెత్తకుండిలా మాదిరిగానే చెత్తచెత్తగా మారిపోయే ప్రమాదం పొంచి ఉందని రెండు మున్సిపాలిటీలలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# చత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

**కేంద్ర కమిటీ సభ్యుడితో పాటు 10మంది మావోయిస్టుల మృతి..**

**ఇద్దరు పోలీసులకు తీవ్ర గాయాలు.. విమానంలో రాయపూర్‌కు తరలింపు..**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని గరియాబాద్, సుక్మా జిల్లాల సరిహద్దు దండకారణ్యంలోని ధానా మలేవాహి ప్రాంతంలో గురువారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఆపరేషన్ కగార్‌లో భాగంగా భద్రత బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారాస పడడంతో ఇరు వర్గాల మధ్య ఒక్కసారిగా ఎదురుకాల్పులు చోటు చేసుకున్నట్లు చత్తీస్‌ఘడ్ సుక్మాజిల్లా పోలీస్ అధికారులు వెల్లడించారు. ఈ భీకర భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మోడం బాలకృష్ణ అలియాస్ మనోజ్ మృతిచెందినట్లు తెలుస్తుంది. ఈయనతో పాటు ఈ ఎన్‌కౌంటర్‌లో మరో 10మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. మరోపక్క సత్తర్ వంతెన ప్రాంతంలో 800మీటర్ల ముందు నక్సలైట్లు అమర్చిన మందుపాతరలను గుర్తించిన భద్రత బలగాలు ఆ ఎల్ఈడి మందు పాతర పేళడంతో సెర్చ్ అపరేషన్‌లో ఉన్న భద్రత బలగాల ఇన్‌స్పెక్టర్ దివాన్‌సింగ్ గుర్జార్, కానిస్టేబుల్ ఆలం మునేష్‌లు తీవ్ర గాయాలపాలవడంతో వారిని హుటాహుటిన విమానంలో రాయపూర్ ఆసుపత్రికి తరలించారు. ఎన్‌కౌంటర్ మృతుల్లో తెలంగాణ ప్రాంతానికి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మోడం బాలకృష్ణకు సంబంధించిన మరిన్ని పూర్తి వివరాలు తెలియవల్సి ఉందని, సుక్మాజిల్లా పోలీసులు వెల్లడించారు. ఒక్కసారిగా చత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో పచ్చటి చెట్ల ఆకులపై రక్తపు మరకలు మరోసారి ఎర్రవనంగా మార్చాయి. ఇప్పటికే కొంతకాలంగా కాల్పుల మోతలతో



అట్టడుకిపోయిన దండకారణ్యం రెండు మాసాలుగా పడుతున్న వర్షాలతో అభయారణ్యం ఒక్కసారిగా పచ్చటి చీర పర్చినట్లుగా మారిపోయింది. దండకారణ్యంలో పగలు, రేయి బేధంలేకుండా భద్రత బలగాలు ఇంక చెట్టు, పుట్ట శోదిస్తునే ఉన్నారు. కొద్ది రోజుల క్రితం బీజాపూర్‌లోని నేషనల్ పార్క్‌లో జరిగిన ఆపరేషన్‌లో పదుల సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఇది జరిగిన కొద్ది రోజులకే తిరిగి కేంద్ర కమిటీ మావోయిస్టు నేత పాత మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నాయకుడిగా తెలుస్తుంది. ఈయనతో పాటు పదిమంది మావోయిస్టులను కోల్పోవడం ఆపార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లు అయింది. ఈ నెల 21నుండి మావోయిస్టు పార్టీ స్థాపన వార్షికోత్సవాలు జరుపుకోవడానికి మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీలు ఇప్పటికే సన్నదమవుతున్న తరుణంలో పిఎల్జిఏ బలగాలకు భారీ నష్టం చవిచూడవల్సి వచ్చింది. ఈ ఎన్‌కౌంటర్‌పై పూర్తి వివరాలు తెలియవల్సి ఉంది.



### యూరియా కొరతకు

# కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**చిగురుమామిడి, ప్రభాత వార్త:** సైదాపూర్ మండలం ఆకునూరు గ్రామంలో కేజీబీవి పాఠశాలలో 90 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డార్మెంటరీ హాల్, భవన మరమత్తులు, మురికి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన 5 లక్షల రూపాయల తో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం రోజున ప్రారంభించారు. అనంతరం మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశారు.వేంకటేశ్వర్లపల్లి లో 5 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ప్రారంభించారు.బూడిదపల్లిలో 5 లక్షల రూపాయల వ్యయంతో ఓపెన్ జిమ్ ప్రారంభం 12 లక్షల రూపాయల వ్యయంతో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశారు.ఎక్లాస్ పూర్ 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,లక్షీ ్మ కిరణ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎక్లాస్ పూర్ లో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిం చుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపిమీ గ్రామాల్లో ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తున్నామని గ్రామాల్లో రోడ్లు, నాళాలు, అంగన్వాడీ భవనాలు ,గ్రామ పంచాయతీ భవనాలు ఇలా అభివృద్ధి పనులు ప్రారంభించు కుంటున్నాం. అని హుస్నాబాద్ నియోజకవర్గం మొత్తం మహిళా సంఘా లకు మా నాన్న పేరు మీద స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నాం అని ప్రతి హోటల్‌లో స్టీల్ సామాగ్రి ఉండేలా పంపిణీ చేశామన్నారు.ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరు స్టీల్ వస్తువులు వాడాలిప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, రేషన్ కార్డులు ఇలా అన్నో పథకాలు అమలు చేస్తున్నామన్నారు. యూరియా కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉంటుంది. కేంద్రం యూరియా తగినంత సరఫరా చేయాలని కేంద్ర మంత్రులకు పలుమార్లు విజ్ఞప్తి చేశాం. రైతులు ఆందోళన చెందవద్దు. యూరియా సమస్య అతి త్వరలోనే తీరుతుందన్నారు.



# విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి

**పేదలకు నాణ్యమైన విద్య**

**స్వచ్ఛంద సంస్థల సహకారం సంతోషకరం**

**ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని ప్రభాతవార్త :** మంథని ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి చేస్తామని రాష్ట్ర ఐ.టి శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. గురువారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు.మంథని మున్సిపాలిటీలో రూ.80 లక్షలతో నిర్మించనున్న నూతన ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. పట్టణంలో ఎంపిపిఎస్ బాలికల పాఠశాల లో టీచ్ ఫర్ చేంజ్ (మంచు లక్ష్మి ఫౌండేషన్) ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన విద్య అందాలని స్వచ్ఛంద సంస్థ టీచ్ ఫర్ చేంజ్ ద్వారా సేవలు అందిస్తున్న మంచు లక్ష్మి, ఇతర ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.విద్య, వైద్య రంగాలలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలో 6 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన టీచ్ ఫర్ చేంజ్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుతో పాటు పిల్లల వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో టీచ్ ఫర్ చేంజ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సమాజంలో మంచి జర జరగాలని నిస్వార్ధంగా కృషి చేస్తున్న మంచు లక్ష్మి కి అభినందనలు తెలిపారు. విద్యా రంగంలో అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు తమ సహకారం అందించడం సంతోషకరమని అన్నారు. విద్యతో విజ్ఞానం వస్తుందని, బాగా చదువుకున్న తర్వాత నాయకులుగా ఎదగడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. మంథని నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని అన్నారు. టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ప్రతినిధులు ప్రముఖ నటి మంచు లక్ష్మి మాట్లాడుతూ మంథని లో 6 తరగతి గదులను డిజిటలైజ్ చేయడం జరిగిందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మొత్తం మా సంస్థ ద్వారా 51 తరగతి గదులలో డిజిటల్ సౌకర్యాలు కల్పించామని అన్నారు. తమ కుటుంబ నేపథ్యం విద్య రంగం నుంచి వచ్చిందని, తమ తాత హెడ్ మాస్టర్ గా పని చేసేవారని తెలిపారు. మంచి నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలనే లక్ష్యంతో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్స్, మంథని రామగిరి కమాన్ పూర్ మండలంలో ఎంపికైన 205 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి పంపిణీ చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించు కోవాలని, ప్రతి సోమవారం లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మంథని మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వెంకన్న,ఆర్.డి.ఓ. సురేష్, సహకార సంఘ అధ్యక్షులు శ్రీనివాస్, విద్యుత్ సలహా మండల సభ్యులు శశిభూషణ్ కాచే, తహసిల్దార్ కుమారస్వామి, ఎంపిడిఓ, మాజీ సర్పంచ్ ఒడ్నల శ్రీనివాస్, జనగామ నర్సింగ రావుతో పాటు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాక్చర్ అయినా ప్రజా సేవలోనే...





**-నూతన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రారంభం**

**-వీల్ చైర్‌లో ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కొల్వాయి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కొద్ది రోజుల క్రితం కాలుకు ఫ్రాక్చర్ అయినప్పటికీ ప్రజాసేవ పరమావధిగా నిత్యం ప్రజా కార్యక్రమాల్లోనే ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలకు ఎక్కడ ఆగకుండా వీల్ చైర్ లో కూర్చొని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు కనిపిస్తున్నారు. కాలుకు ప్యాక్చర్ అయిన ఫ్యాక్చర్ అయినా కాల్ తోనే ప్రజలలోకి వెళ్తున్నారు. బీర్పూర్ మండలంలో పర్యాటనలో భాగంగా గురువారం రోజు కోల్వాయి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (హెల్త్ సబ్ సెంటర్)కార్యక్రమంలో భాగంగా 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన పల్లె దావకానాను ప్రారంభించినారు. రామాలయం కళ్యాణ మండపం లో గీతా కార్మికులకు 72 మందికి 100 శాతం సబ్సిడీ తో కాటమయ్య కిట్లను పంపిణీ చేసినరు. బీర్ పూర్ మండలానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 5 లక్షల 80 వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాటమయ్య కిట్లు గీతా కార్మికుల పాలిట శ్రీరామ రక్ష...గీతా కార్మికుల వృత్తి సాహసోపేతమైనది..గీతా కార్మికులకు ఎల్లప్పుడూ అన్ని విధాలుగా అండగా ఉన్నా... ఇకముందు కూడా అండగా ఉంటాననిమండలంలో అన్ని కుల సంఘాల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే అకుంఠిత దీక్షకు ఆశ్చర్యపోయిన బీర్పూర్ మండల ప్రజలు చిన్న సమస్య వస్తేనే నెలల తరబడి విశ్రాంతి తీసుకున్న ఈ రోజుల్లో కాలు ప్యాక్చర్ అయినప్పటికీ ప్రజా సేవే పరమావధిగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ కార్యకర్తలను పలకరిస్తూ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూన్న ఎమ్మెల్యేను చూసిన జనాలు నిజమైన ప్రజా సేవకులు మా సంజయ్ అన్న అంటూ కొనియాడారు. తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల వద్దకు చైర్ లో రావడం ప్రజలతో కలవడం ఎవరికి సాధ్యం కాదని ,ఈ కాలంలో ఇటువంటి నాయకుడు జగిత్యాల ప్రజలకు ఎమ్మెల్యేగా ఉండటం తమూ చేసుకున్న అదృష్టం అని కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలు, యువకులు, నాయకులు కార్యకర్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ ప్రమోద్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్, కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, జిల్లా సంక్షేమ అధికారి సునీత, ఎంపీడీవో భీమేష్, మహంకాళి రాజన్న, నారపాక రమేష్, గౌడ సంఘం అధ్యక్షుడు రామచంద్రం గౌడ్, మండల నాయకులు, ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెటా ఫండ్ పేరిట భారీ మోసం

**-నలుగురు నిందితులు అరెస్ట్**

**-కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లాలో మెటా ఫండ్ అనే నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ కంపెనీ పేరుతో ప్రజలను మోసగించిన కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వివరాలను మీడియాకు ప్రకటన రూపంలో విడుదల చేశారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి కోసం గాలిస్తున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌కు చెందిన వరాల లోకేశ్వర్ రావు అనే వ్యక్తి, మెటా ఫండ్ పేరుతో ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో డబ్బులు పెడితే మూడు రెట్లు లాభం వస్తుందని ప్రజలను నమ్మబలికాడు. అతడితో చేతులు కలిపి కరీంనగర్‌కు చెందిన బూర శ్రీధర్, తులసి ప్రకాష్, దాసరి రమేష్, దాసరి రాజు ఈ మోసంలో భాగస్వాములయ్యారు. వీరంతా కలిసి 8 మంది బాధితుల నుండి సుమారు ..54,65,000/ (యాభై నాలుగు లక్షల అరవై ఐదు వేల రూపాయలు) వసూలు చేశారు. సేకరించిన డబ్బును తమ స్థానిక శ్రీ రామ టింబర్ డిపోలో తీసుకొని, బాధితులకు నకిలీ ఐడీలను సృష్టించి మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపిన క్రమంలో, పోలీసులు కరీంనగర్ కు చెందిన నిందితులు బూర శ్రీధర్ (55), తులసి ప్రకాష్ (56), దాసరి రమేష్ (59), మరియు దాసరి రాజు (39) లను అరెస్ట్ చేసి కోర్టు ఉత్తర్వుల మేరకు జైలుకు తరలించారు. ఈ మోసానికి ప్రధాన సూత్రధారి అయిన వరాల లోకేశ్వర్ రావు ఇంకా పరారీలో ఉన్నాడు. అతనికోసం గాలిస్తున్నామని అతన్ని త్వరలో పట్టుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. సాధారణ ప్రజలు ఇటువంటి ఖిమూడు రెట్లు లాభంఖి , ఇన్వెస్ట్మెంట్ స్కీములు, నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ వంటి మోసపూరిత పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కేసును ఛేదించి నిందితులను పట్టుకొనుటలో కృషి చేసిన సీసీఎస్ ఇన్స్పెక్టర్ ఆర్ .ప్రకాష్, ఎస్సైలు తోట తిరుపతి, నేరేళ్ళ రమేష్, హెడ్ కానిస్టేబుల్ హసన్, కానిస్టేబుల్ అనిల్, ఖలీఫా లను సిపి ప్రత్యేకంగా అభినందించారు.

## గంజాయి విక్రయిస్తున్న నిందితుని అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ మండలం ముగ్దూంపూర్ గ్రామ శివారులో గంజాయి విక్రయి స్తున్న నిందితున్ని రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం ఉదయం ఎస్సై నరేష్ సిబ్బంది తో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మోగ్దూం పూర్ గ్రామ శివారులోని బస్టాండ్ కు దగ్గరలో ఒక మగ వ్యక్తి అనుమాన స్పదముగా కనిపించి పోలీస్ లను చూసి పారిపోవుటకు ప్రయత్నించాడు. పోలీసులు వెంబడించి అతడిని కొంచం దూరంలో పట్టుకొని బ్యాగ్ తనిఖీ చేయగా అందులో ప్రభుత్వం నిషేదించి నటువంటి గంజాయి లభ్య మయింది. అతడిని విచారించగా పేరు దీపక్ కుమార్ ముక్తియా (25) గా గుర్తించారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో నివాసం ఉంటున్న నిందితుడు హమాలీ పని చేసుకుంటూ జీవనోపాధి పొందుతాడు. పండుగల సందర్భాల్లో సొంత రాష్ట్రమైన బీహార్ కు వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు గంజాయి తీసుకువచ్చి విక్రయి స్తుంటాడు. గురువారం ఉదయం గంజాయి అమ్ముటకు మోగ్దూంపూర్ కు వచ్చి రోడ్ ప్రక్కన అమ్ముటకు ప్రయత్ని స్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 1120 గ్రాముల గంజాయి, 5600 నగదు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## నేరాలు-దారుణాలు

### మతిస్థిమితంలేని యువతి బావిలో దూకి ఆత్మహత్య

**-ధరూర్ గ్రామంలో విషాదం**

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ ధరూర్ గ్రామంలో విషాదం నెలకొంది గ్రామానికి చెందిన బాలే లక్ష్మణ్ పద్మ దంపతుల కుమార్తె దివ్య 28మతిస్థిమితం సరిగ్గా లేక గురువారం ఉదయం బావిలో దూకి బలవన్మ రణానికి పాల్పడింది వివరాలు ఇలా ఉన్నాయి బయటకు వెళ్తున్నట్టు ఇంట్లో చెప్పి వెళ్లిన దివ్య ఎంతసేపటికి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా వ్యవసాయ బావిలో ఆమె మృతదేహం లభించింది కాగా గత కొంతకాలంగా అనారో గ్యంతో బాధపడుతున్న దివ్య మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు దివ్య తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

### పిడుగుపాటుకు గేదె మృతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త :



మండలములోని పెద్దలింగాపూర్ గ్రామములో గురువారం కురిసిన వర్షానికి పిడుగు పడి గేదె మృతి చెందింది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పయ్యావుల రామ కృష్ణ రోజు మాదిరిగా తన గేదెను పొలం వద్ద మేత కోసం తీసుకెళ్లగా మధ్యాహ్నం కురిసిన వర్షంలో పిడుగు పాటుకు గురై మరణించినట్లు రోదిస్తూ పేర్కొ న్నారు. దాదాపు 70 వేల రూపాయలు విలువ చేసే గేదె మృతి చెందడముతో ఉపాధి కోల్పోయానని, ప్రభుత్వం ఆదుకోవాలని రామకృష్ణ కోరారు.

### రోడ్డు ప్రమాదంలో ఐకెపి సీసీ మృతి

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లిలో ఐకెపి సీసీగా విధులు నిర్వహిస్తున్న కొత్తూరి రవికుమార్ రోడ్డు ప్రమాదంలో గురువారం మృతిచెందాడు. పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నామాపూర్ గ్రామానికి చెందిన కొత్తూరి రవికుమార్ (53) రోజు వారి విధుల్లో భాగంగా మండలంలోని ఐతుపల్లి గ్రామానికి మోటార్ సైకిల్ పై వెళ్లి తిరిగి వస్తుండగా నందగిరి పెద్దమ్మ గుడి దగ్గర రోడ్డుపై కోతి అడ్డు రావడంతో కోతిని తప్పించబోయి మోటార్ సైకిల్ అదుపుతప్పి రోడ్డుపై పడడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడని ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### ఎలుకల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఎలుకల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై అనిల్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోదురు గ్రామానికి చెందిన భూరం దేవదాస్ 50 గత కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్ దేశం వెళ్తున్నాడు. గత రెండు నెలల క్రితం ఇంటికి తిరిగి రాగా మళ్లీ గల్ఫ్ దేశం వెళ్తానని అతని భార్యతో తెలుపగా, ఇద్దరు పిల్లలకు ఇంకా వివాహం కాలేదని వివాహం అయ్యాక నువ్వు గల్ఫ్ దేశం వెల్దువని భార్య చెప్పడంతో వీరి మధ్య చిన్న గొడవ జరిగింది. మనస్థాపంతో ఈనెల తొమ్మిదిన ఉదయం తన ఇంటి ఆవరణంలో బాత్రూం దగ్గర వాంతులు చేసుకుంటుండగా అతని భార్య రాజమణి కొడుకు ప్రవీణ్ చూసి ఏమైందని అడగగా ఎలుకల మందు తాగానని చెప్పగా అతని వెంట వెంటనే ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్ లోని ప్రైవేటు హాస్పిటల్ లో జాయిన్ చేశారు. కాగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. అతని భార్య రాజమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## స్థానిక సంస్థలు పెట్టి చూడండి. బిఆర్ఎస్ దమ్ము ఏంటో చూపిస్తాం...

**భీమారం, ప్రభాత వార్త**

బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోమని, చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థతో నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలలోని పేదలకు ఎన్నో ఉచిత వైద్య సేవలు అందించి వైద్య ప్రదాతగా పేరు తెచ్చుకున్నారని మేడిపల్లి, భీమారం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు క్యాతం సత్తిరెడ్డి అన్నారు. భీమారం మండల కేంద్రం లో గురువారం మీడియాతో మాట్లాడుతూ మొన్న వేములవాడ ఇన్చార్జి చల్మెడ మండలంలోని సమస్యలపై ప్రెస్ మీట్ పెడితే ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా ఇష్టం వచ్చి నట్లు మాట్లాడుతున్నారని, దమ్ముంటే స్థానిక సంస్థలు పెట్టండి, మా బిఆర్ఎస్ బలం బలగం చూపిస్తామని సవాలు విసిరారు. చందుర్తిమోత్కురావు పేట రోడ్డు ఎందుకు వేయడం లేదని అడిగితే దానిపై మాట్లాడకుండా మా నాయకుడు ప్రజల్లో ఉంటాడని, రోజు నియోజకవర్గ తిరుగుతాడని కాంగ్రెస్ నాయకులు మాట్లా డడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. శిలాఫలకాలు శంకుస్థాపనలకు కొబ్బరికాయ కొట్టి పోవడం కాదు, అభివృద్ధి చేసి చూపించాల న్నారు.రైతులకు యూరియా అందించడంలో పూర్తిస్థాయిలో కాంగ్రెస్ విఫలమైందని యూరియా కోసం రైతన్న ప్రశ్నిస్తే వారిపై కేసులు పెడుతుందని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసి అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలువాలన్నారు.ఎన్నికల్లో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు 6 గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ నాయకులు కలికోట సూరమ్మ ప్రాజెక్టుపై పూర్తి అవగాహన తెచ్చుకున్న తర్వాతే ప్రెస్ మీట్ లు పెట్టడం మంచిదని మా ఉద్దేశం అని అన్నారు. అలాగే సీనియర్ నాయకులు నెల్లుట్ల ప్రభాకర్ మాట్లాడుతూ మా నాయకుడు చల్మెడ 1990లోనే ద్విచక్ర వాహనంపై నియోజకవర్గంలోని ఆయా మండలాల ప్రతి ఊరును తిరిగిన వ్యక్తి అని ఆయనకు అన్ని గ్రామాలపై పట్టు ఉందని, ఉమ్మడి మేడిపల్లి మండల అందరికీ సుపరిచితుడేనని మతిలేని మాటలు కాంగ్రెస్ నాయకులు మాట్లాడవద్దని హెచ్చరించారు. ఈనాడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 600ల రోజులు గడుస్తున్నప్పటికీ కేవలం భూమి పూజలకు శంకుస్థాపనలకు తప్ప అభివృద్ధి ఏం చేసింది చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఉమ్మడి మేడిపల్లి మండలాల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు అజిత్ రావు, మకిలి దాస్, దేశవేని కృష్ణ, నాంచారి రాజేందర్, లక్ష్మణ్, నెల్లూరుట్ల ప్రభాకర్, పరమేష్, లోక జలపతి రెడ్డి, ఆది రెడ్డి, కావర్ల సురేష్, ఆర్మూర్ వంశీ, లోలాపు రాజారెడ్డి, సిహెచ్ రవీందర్ రావు, క్తైరం కొండ సుధాకర్, తేలు అంజయ్య, గంధ్ర సురేందర్ రావు, సురేష్ రావు, రాజబోస్, లక్ష్మీ మ్రరాజం, రాజేందర్, భూమేష్ గౌడ్, గంగ నరసయ్య, గంగరాజం, చారి పాల్గొన్నారు.






## ముఖ్యమంత్రి సహాయ నిధి పేద మధ్యతరగతి ప్రజలకు అండ...

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**కోరుట్ల, ప్రభాతవార్త :**

అనారోగ్య సమస్యల వల్ల ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు. కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన రూ. 9 లక్షల 49 వేల విలువ గల 22 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వైద్య క్రీడల పట్ల పెద్దపీట వేస్తున్నారని గత 20 వ్యవధిలో 4 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరిగిందన్నారు. కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన చిన్నారికి ఒక లక్షా 75 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందజేయడం జరిగిందన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని సర్పరాజు పల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్ట కింద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని త్వరలోనే అక్కడ గృహప్రవేశాలు చేపట్టబోతున్నారని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా చేపట్టుకోవాలని, నిర్మాణాలు ఏ విధంగా జరిగితే ఆ విధంగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమవుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు కూడా త్వరగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లేదా మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని, ప్రజలు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చేయడం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు



## పోతరాజు వేశధారణలో అలరించిన తొంబర్రావుపేట ఉపాధ్యాయుడు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

రాజస్థాన్ రాష్ట్రంలో ఉదయ్ పూర్ లోని జాతీయ సంస్కృతిక వనరులు, శిక్షణా సంస్థలో జరుగుతున్న జాతీయ స్థాయి విద్యా శిక్షణా ముగింపు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం చరిత్ర, వారసత్వ సంపద, కళలు,పండుగలు !! సంస్కృతిపైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి నృత్య కళల ప్రదర్శన లో ఆహూతులను అలరించిన తెలంగాణ ఉపాధ్యాయ బృందం సభ్యులు. జాతీయ విద్యా విధానం 2020 లో భాగంగా బోధనను ఆసక్తిగా మార్చుటకు విద్యలో పప్పెట్రీ/బొమ్మల పాత్ర అనే అంశము పైన ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 10 వరకు 15 రోజుల పాటు, రాజస్థాన్ రాష్ట్రం, ఉదయ్ పూర్ లో భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గల జాతీయ సంస్కృతిక వనరులు, శిక్షణా సంస్థ లో దేశవ్యాప్తంగా గల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు విద్యా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పదమూడు రాష్ట్రాలకు చెందిన తొంభై మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనగా, మన తెలంగాణ రాష్ట్రం నుంచి ఉత్తమ బోధనా పద్ధతుల విభాగం (బెస్ట్ ప్రాక్టీసెస్) లో మేడిపల్లి మండలం తొంబర్రావుపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జయంత్ కుమార్ తో పాటు వివిధ జిల్లాలు నుండి ఎంపికైన గాజుల వెంకటేష్(నాగర్ కర్నూల్ జిల్లా) రఘురాం(నాగర్ కర్నూల్ జిల్లా), ఈశ్వర్ (వనపర్తి జిల్లా), నవీన్ రెడ్డి, (నల్లగొండ జిల్లా), అంజని(హన్మకొండ జిల్లా), ఎల్లన్న (నిర్మల్ జిల్లా), నిఖత్ ఫాతిమా (పెద్దపల్లి జిల్లా), సౌజన్య(కామారెడ్డి జిల్లా),రమేష్ (వికారాబాద్ జిల్లా)ల ఉపాధ్యాయులు పది మంది మన రాష్ట్రం తరపున ఈ శిక్షణలో తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించారు. ఈ ముగింపు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం చరిత్ర, వారసత్వ సంపద, కళలు, సంస్కృతి, విద్యాభివృద్ధి పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి, నృత్య కళల ప్రదర్శన చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో వైభవంగా నిర్వహించుకునే బోనాల పండగ ప్రదర్శనలో భాగంగా పోతరాజు వేషధారణలో తొంబర్రావుపేట ఉపాధ్యాయుడు జయంత్ అందరినీ అలరించడమే కాకుండా అధికారుల మన్ననలు అందుకున్నారు. రాణి రుద్రమ దేవి వేషధారణలో అంజనీ, వివిధ వృత్తుల గురించి పల్లె పాట, బతుకమ్మ, బోనాలు గురించి చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ ఉపాధ్యాయులు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం, హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి విద్యాశాఖ అధికారుల సమావేశంలో బెస్ట్ టీచింగ్ ప్రాక్టీసెస్/ ఉత్తమ బోధనా పద్ధతుల పైన చేసిన పవర్



పాయింట్ ప్రజెంటేషన్ ఆధారంగా ఎంపిక కావడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి పాఠశాలలో నిర్వహిస్తున్న ఉత్తమ బోధనా పద్ధతులను, వినూత్న కార్యక్రమాలను, బోధనోపకరణాలతో మరియు ఐసిటి టూల్స్ ఉపయోగించి కృత్యాధార పద్ధతిలో అర్థవంతమైన బోధన, కృత్రిమ మేధ/ఏఐ తో డిజిటల్ తరగతులు, 5వ తరగతి గురుకుల ప్రవేశాలకు ప్రత్యేక తరగతులు, ఆన్లైన్ తరగతులు నిర్వహించడం, స్పోకెన్ ఇంగ్లీష్ ప్రత్యేక తరగతుల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులు సులభంగా ఇంగ్లీష్ మాట్లాడటం, కంప్యూటర్ విద్య, ప్రత్యేక దినోత్సవాలు, పాఠశాలకు వనరులను సమకూర్చడంలో దాతలు, తల్లిదండ్రుల సహకారం, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకం కల్పించడం, విద్యార్థుల సంఖ్యను పెంచడం, మొ.న అన్ని అంశాలను జాతీయ స్థాయి వేదికపైన వివరించారు. ఈ శిక్షణలో బోధనను ఆసక్తిగా మార్చుటకు పప్పెట్రీ/బొమ్మల పాత్ర, మెలకువలు, బోధనా పద్ధతుల గురించి తెలుసుకొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, అభివృద్ధికి మరింతగా కృషి చేస్తామన్నారు. సీసీర్టీ, ఉదయపూర్ రీజినల్ అధికారి అభిక్ సర్కార్, శిక్షణ పర్యవేక్షకులు హితేష్ పనేరి లు తెలంగాణ ప్రదర్శనను అభినందించారు. పదిహేను రోజుల శిక్షణలో పాల్గొని, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి యోగ్యతా పత్రాలను అందించారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

దున్నేవాడికే భూమి కావాలని భూమి కోసం భుక్తి కోసం వెట్టి సాకిరి విముక్తి కోసం మట్టి మనుసులు నడిపిన మహత్తర పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమని సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు తెలిపారు. డివిజన్ కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ అన్నమయ్య గుట్ట ప్రాంతంలో గల సిపిఐ పార్టీ ఖాళీ స్థలంలో సీనియర్ నేత మచ్చ గరుడాద్రి అరుణపతాకాన్ని ఎగరవేశారు. అనంతరం పార్టీ నేతలు మాట్లాడుతూ సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరిగిన పోరాటంలో దున్నేవాడికే భూమి అనే నినాదం ఆంధ్ర మహాసభ 1947లో పిలుపునిచ్చిందన్నారు. ఈ పోరాటానికి పిలుపునిచ్చి వహించిన బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, మత్తు మోహినుద్దీన్, బొమ్మ గాని ధర్మభిక్షం పాల్గొన్నారని తెలిపారు. నిజాం నిరంకుశ పాలనలో కాసిం రాజ్వీ రజాకారులు దేశ్ముకులు జమీందారులు భూస్వాములు గ్రామాలపై పడి జరిపిన దాడులలో 4500 మంది కమ్యూనిస్టులు కోల్పోయారని రజాకారుల పాల నుండి 3000 గ్రామాలు విముక్తి పొందాయని 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేయబడ్డాయని వివరించారు. ఈ పోరాటం కమ్యూనిస్టు దేశంగా మారుతుందని సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనికుల్ని తీసుకువచ్చి నిజాం నవాబు లొంగిపోవాలని చెర్య గైకొనడంతో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం చేసిందన్నారు. ఈ చరిత్రను హిందూ ముస్లిం మధ్య జరిగిన జగడముగా బిజెపి ప్రభుత్వం వక్రీకరిస్తుందన్నారు. అమరవీరుల విగ్రహాలను హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై నెలకొల్పి ప్రభుత్వమే అధికారికంగా వారోత్సవాలు జరపాలని, నేటి తరానికి తెలిసే విధంగా విద్యార్థులకు పాఠ్యాంశంలో చేర్చాలన్నారు. భగత్ సింగ్ నగర్ ప్రాంతంలో అమరులైన పార్టీ నేతలకు జోహార్లర్పించారు. తదుపరి సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నేతలైన మచ్చ గరుడాద్రి నల్ల భీమయ్య పిస్నంశెట్టి బ్రహ్మానందం ఎండి మోలానా బండ్ల కళావతి తదితర నేతలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా మండల పట్టణ నేతలు ఎన్ ఎం రాధా, ఎండి ముక్రం, మహమోద్ అలీ, చెన్న శ్రీనివాస్, మేదర్ గణేష్, తిప్పర్తి రమేష్, పులగం గోపాల్, బాదం మోహన్, గుండేటి పోశెట్టి, సుశీల, పద్మ తదితరులు పాల్గొన్నారు



వార్త కథనానికి స్పందన

# డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో జ్వరాల సర్వే

**-విడతలవారీగా వైద్య క్యాంపుల ఏర్పాటు**

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని పలు గ్రామాలలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయని వార్తాపత్రికలో సెప్టెంబర్ 2 వ తేదీన ప్రచురితమైన కథనానికి జిల్లా వైద్యాధికారుల డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్ ద్వారా స్పందన లభించింది. వివరాల్లోకి వెళితే గురువారం రోజున జిల్లా వైద్యాధికారులు డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉమ్మడి మండల వైద్యులు రాధారెడ్డి తో కలిసి మండలంలోని గ్రామాలలో తుంగూరు గ్రామంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి జ్వరాల సర్వే నిర్వహించారు. మండలంలోని వైద్యుల ఆధ్వర్యంలో తుంగూరు గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించి జ్వరంతో బాధపడుతున్న బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జ్వర బాధితుల ఇంటి పరిసరాలను పరిశీలించారు. ఇంటి చుట్టూ పరిసరాలలో నీటి నిల్వలు చెత్త చెదారం ఉన్న ప్రదేశాలను గుర్తించి దోమలు పెరగకుండా జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ పలు ఇండ్ల పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను చూపించి ఆ నీటి నిల్వలో పెరిగే తోక పురుగులు డెంగు దోమ లుగా రూపంత్నర చెందు తాయని కావున ఇంటి




పరి సరాల్లో కొబ్బరి బొండాలు, టైర్స్, కూ లర్లు, వాడని నీటి నిల్వ బకెట్, డ్రంబ్స్, రోళ్ల ఇతర నిల్వ వస్తువులు ఆరు బయట ఉంటే వాటిల్లో వర్షం నీరు నిలిచి తోక పురుగులు తయారవుతాయని వాటిని తొలగించాలని సూచించారు. డెంగ్యూ దోమలు అనేవి కేవలం మంచి నీటిలోనే పెరుగుతాయని ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు ఎక్కడ కనిపించినా వెంటనే నీటిని ఖాళీ చేయాలని తెలిపారు.నీటి నిల్వ ప్రదేశాల్లో మోటార్ వాహనాల్లో తీసేసిన ఆయిల్ ను నీటిలో పోస్తే పైన ఆయిల్ పేరుకొని లార్వా తయారు కాకుండా ఉంటుంది. లార్వా ఉంటే దోమగ రూపాంతరం చెందకుండా నివారిస్తుంది. దోమలు లేకుండా చేద్దాం.డెంగీ భారీ నుంచి కాపాడుకుందాం అని అన్నారు. గ్రామాలలో డెంగ్యూ జ్వర బాధితులు ఉన్నాట్టు గుర్తించామని, వైరల్ జ్వరా బాధితులు ఎక్కువగా ఉన్నరని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే వ్యాధులను దూరం చేసుకోవచ్చని అది ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల వైద్యులు రాధారెడ్డి, కుదుస్, కిషోర్ పవర్, ఎం ఎల్ హెచ్ పి సుష్మ, మరియు ఆయా గ్రామాల ఆశ వర్కర్లు ఎం ఎల్ హెచ్ పి లు పాల్గొన్నారు.

### వార్తాపత్రిక యాజమాన్యానికి అభినందనలు

బీర్పూర్ మండలంలో విజృంభిస్తున్న విశ్వ జ్వరాల గురించి ప్రత్యేక కథనం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను జిల్లా వైద్యాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి గ్రామాలలోని వైద్యులు నిరంతర క్యాంపులు సర్వే లు నిర్వహించి జ్వర బాధితులను గుర్తించేందుకు జ్వర బాధితుల గురించి ప్రత్యేక కథనం ప్రచురించడం ద్వారా కృషి చేసినటువంటి వార్త పత్రిక రిపోర్టర్ ను అభినందిస్తూ వార్త పత్రికకు యాజమాన్యానికి బీర్ పూర్ మండల ప్రజలు , యువకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉమ్మడి బీర్ పూర్ మండల మెడికల్ అసోసియేషన్ నూతన ఎన్నిక

**-మండల అధ్యక్షులుగా మామిడిపల్లి రాజలింగం**



బీర్‌పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్, సారంగాపూర్ మండల కు సంబంధించి మెడికల్ అసోసియేషన్ ఎన్నికను గురువారం రోజున నిర్వహించుకున్నారు. బీర్పూర్ మండల కేంద్రంలో లక్ష్మీ నరసింహ స్వామి గుట్ట కింద కళ్యాణ మండపంలో మండల మెడికల్ డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్రీ వారి సమావేశం నిర్వహించుకొని సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా మామిడిపల్లి రాజలింగం ను, ప్రధాన కార్యదర్శిగా కనకం ఆగస్టిన్ ను , కోశాధికారిగా ఎర్ర శ్రీహరి, ఉపాధ్యక్షులుగా చెట్ల శేఖర్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశం మల్లేశం, చంద్రశేఖర్, శనిగారా రాజేష్, మహేందర్, రంజిత్, దేవేందర్, మల్లేశం, జ్ఞానేశ్వర్, గంగాధర్, గంగారం, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మెట్‌పల్లి మాజీ జడ్పీటీసీ కాటిపెల్లి రాధ శ్రీనివాస్ దంపతుల కుమారుడు



శ్రీకర్ రెడ్డి ప్రమాద వశాత్తూ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను స్వగృహంలో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట నాయకులు అనూప్ రావు, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉపాధ్యాయుడు గంగాధర్‌కు ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డు

**-ఇండియన్ స్కూల్ అవార్డ్స్‌లో ప్రత్యేక గుర్తింపు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అహ్మదాబాద్, గుజరాత్: విద్యా రంగంలో వినూత్న బోధనా పద్ధతులను ఆవిష్కరించి, గణితాన్ని సులభతరం చేయడానికి అద్భుతమైన కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఉపాధ్యాయుడు అడ్లగట్ట గంగాధర్‌కు జాతీయ స్థాయిలో అరుదైన పురస్కారం లభించింది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక ఇండియన్ స్కూల్ అవార్డ్స్ ఫంక్షన్లో ఆయనకు ఈ గౌరవం దక్కింది.రోబో స్కూల్ చాంప్స్ ఫ్యూచర్ టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో, సంస్థ చైర్మన్ !! డైరెక్టర్ అక్షయ్ అహుజా ల అధ్యక్షతన ఈ అవార్డుల కార్యక్రమం ఐటీసీ హోటల్‌లో జరిగింది. ఈ సందర్భంగా గంగాధర్ తన వినూత్న బోధనా విధానాల గురించి వివరించారు. ముఖ్యంగా, ఆయన రూపొందించిన ఖిఅంగులియా అబాకస్ 2.0ఖి విధానం అబాకస్ స్పీడ్ క్యాలిక్యులేషన్స్‌లో ఒక నూతన ఒరవడిని సృష్టించింది. ఈ పద్ధతి ద్వారా వేలాది మంది విద్యార్థులు ఎటువంటి క్యాలిక్యులేటర్ సహాయం లేకుండానే అత్యంత వేగంగా లెక్కలు చేయగలుగుతున్నారు. అంతేకాకుండా, పది చేతివేళ్లను ఉపయోగించి 1 నుండి 100 వరకు గుణకారం ఎక్కాలను సులభ రీతిలో నేర్చుకునేలా ఆయన బోధిస్తున్నారు.గంగాధర్ బోధనా పద్ధతులు విద్యార్థులలో గణితం పట్ల భయాన్ని పూర్తిగా తొలగించడమే కాకుండా, వారిలో అద్భుతమైన ఫలితాలను సాధించేందుకు దోహదపడుతున్నాయి. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 10న జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన అత్యుత్తమ కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందజేశారు. ఈ పురస్కారం కేవలం ఆయనకు మాత్రమే కాకుండా, తెలంగాణ విద్యా రంగానికి కూడా గొప్ప గౌరవాన్ని తీసుకువచ్చింది.అడ్లగట్ట గంగాధర్ వంటి ఉపాధ్యాయులు విద్యా బోధనలో తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులు భవిష్యత్తు తరాలకు గణనీయమైన ప్రయోజనాలను చేకూరుస్తున్నాయి. వారి అంకితభావానికి, కృషికి ఈ జాతీయస్థాయి గుర్తింపు ఒక గొప్ప ప్రోత్సాహం.



# జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జాతీయ మెగా లోక్ అదాలత్ ఈనెల 13న ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షి దారులు రాజీ పడాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని ,డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.

# ఓపెన్ బ్యాలెట్ నిర్వహించిన సిఐటియు

ఇల్లందు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికులకు సొంతిల్లు కల నెరవేర్చాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం జెకె 5 ఓసి, జిఎం ఆఫీస్, వివిధ డిపార్ట్మెంట్ల వద్ద ఓపెన్ బ్యాలెట్ ను నిర్వహించారు. సింగరేణి యాజమాన్యం పెద్ద ఎత్తున సెక్యూరిటీ సిబ్బందిని మోహరించి భారీ ఎత్తున బందోబస్తు నిర్వహించి, కార్మికులను ఈ కార్యక్రమంలో పాల్గొనకుండా నివారించేందుకు ప్రయత్నించింది. నాయకులను గేట్ లోపలికి పోకుండా ఆంక్షలు విధించినప్పటికీ కార్మికులు ఓపెన్ బ్యాలెట్ లో పాల్గొన్నారని ఆ సంఘ నాయకులు అబ్దుల్ నబి, బ్రాంచ్ కార్యదర్శి ఎం.డి అబ్బాస్ తెలిపారు. 202425 ఆర్థిక సంవత్సర లాభాలు ప్రకటించిన యాజమాన్యం 35 కార్మికులకు చెల్లించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం బకాయిపడ్డ 42 వేల కోట్ల రూపాయలను యాజమాన్యం తిరిగి రాబట్టాలని కోరారు. అదేవిధంగా మారు పేర్ల సమస్యను కూడా తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# బావిలో దూకి యువతి ఆత్మహత్య

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామంలో విషాదం నెలకొంది.గ్రామానికి చెందిన బాలే లక్ష్మణ్ పద్మ దంపతుకుమార్తె దివ్య(26) బావిలో దూకి బలవన్మరణానికిపాల్పడింది. బహిర్భూమికి వెళ్తున్నట్టు ఇంట్లో చెప్పివెళ్లిన దివ్య తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంసభ్యులు వెతుక్కుంటూ వెళ్లారు. ఈ క్రమంలోవ్యవసాయ బావిలో దూకిన దివ్యను గమనించిహుటాహుటిన ఆసుపత్రికి తరలించే క్రమంలోపరిస్థితి విషమించి మృతి చెందింది. కాగా గకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న దిమ్యానసికంగా కృంగిపోయి ఆత్మహత్యకు పాల్పడిఉంటుందని స్థానికులు చెబుతున్నారు.తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పంటల సాగుపై డిజిటల్ సర్వే

సారంగాపూర్ ప్రభాత వార్త :

రాష్ట్ర వ్యాప్తంగా పండిస్తున్న పంటల సాగును డిజిటలీకరణ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ పంట సర్వేను మండల వ్యవసా



యశాఖ అధికారి ప్రదీప్,ఏఈవో వెంక టేష్, మండల కేంద్రం, రేచపల్లి గ్రామం లో గురు వారం ప్రారంభించారు. విస్తరణ అధికారులకు ప్రభుత్వం బాధ్యతలను అప్పగించింది. ప్రత్యేకంగా రూపొం దించిన యాప్‌ను వారు వినియో గిస్తున్నారు. ఒక్కో పురుష ఏఈవోకు రెండు వేలు, మహిళా ఏఈవోకు 1,800 ఎకరాల భూములను కేటాయించారు. ఒక్కో ఏఈవో పరిధిలో 5 వేల ఎకరాల భూములు ఉంటే వాటిలో రెండు వేలు డిజిటల్ క్రాప్ సర్వే చేయాలి. మిగతా మూడువేల భూములను సాధారణంగా పంట నమోదు చేయాల్సి ఉంటుంది.

# షుగర్ ఫ్యాక్టరీపై అఖిలపక్ష సమావేశం ఒక డ్రామా

### -జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



షుగర్ ఫ్యాక్టరీ పై అఖిలపక్ష సమావేశం ఒక డ్రామా పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి ఈ సందర్భంగా డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ షుగర్ ఫ్యాక్టరీ పై రౌండ్ టేబుల్ సమావేశం ఒక డ్రామా అని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బి ఆర్ ఎస్ నేతలు ఎందుకు తెరిపించలేకపోయారని ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యాక్టరీని తెరిపించడంలో ఎందుకు డ్రామాలాడుతుందని ప్రభుత్వం వేసిన మంత్రి శ్రీధర్ బాబు కమిటీ ఉత్తదేనా కమిటీ కాలయాపనకేనా అని కమ్యూనిస్టు పార్టీలు ఎప్పుడైనా షుగర్ ఫ్యాక్టరీ గురించి ప్రభుత్వాన్ని నినదీశారా కార్మికుల గురించి ఏనాడైనా ఉద్యమాలు చేశారని కాంగ్రెస్, బిఆర్ఎస్,కమ్యూనిస్టులు రైతులను మోసం చేయడం తప్ప ఫ్యాక్టరీని తెరిపించే విషయంలో చిత్తశుద్ధి లేదని స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఫ్యాక్టరీ పేరుతో ఒక డ్రామా ఆడటం తప్ప చెరుకు రైతులను మోసం చేయడమే మరి లక్ష యంగా పెట్టుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చేతకాకుంటే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయండి తెరిపించే బాధ్యత ఎంపీ ధర్మపురి అరవింద్ తీసుకుంటారని అన్నారు. రైతుల కోసం కేవలం బిజెపియే ఉద్యమాలు చేసింది షుగర్ ఫ్యాక్టరీ విషయంలో బిజెపి చేసే పోరాటాలకు మద్దతు తెలుపాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, నిజాంబాద్ పార్లమెంట్ కో కన్వీన గుంటుక సదాశివ్,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకేటి విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### -నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింహారావు


ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింహారావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు 3,75 లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను జువ్వాడి నర్సింగరావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుంది అన్నారు. అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్య సమస్యల వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చయిన వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయని ద్వారా త్వర త్వరగా అందజేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఇంత తొందరగా వచ్చేవి కావని. ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ముఖ్యమంత్రి సహాయని చెక్కులు త్వరగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, శ్రీకాంత్, గంగాధర్, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, సింగల్ విండో చైర్మన్ బాస శ్రావణ్ కుమార్, కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, నల్ల రమేష్, పెంట లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# డీఈవో తొలగింపు ఆంతర్యమేమిటో!




GOVERNMENT OF TELANGANA
ABSTRACT
Department - Smt. Chaitanya Jaini, Deputy Director
Andhra Pradesh to State of Telangana - Admitted to d
ed.
SCHOOL EDUCATION (SERVICES.I) DEPARTMENT
o. 128 Dated:22.
Read the fo
1. Circular Memo.No.9940/SPF-MC/2015, dt.06.10.2017.
2. Government Letter No.5014/Services. I/2021, Dt:07.06.2022.
3. The DSE, Hyderabad Rc.No.135/Ser.I/2021-2 dt:14.06.2022.
4. G.O.Rt.No.99 School Education (Ser.I) Department, dt:21.06.2
Government of Andhra Pradesh.
G.O.Rt.No.231, School Education (Ser.I) Department, dt.04.0
Government of Andhra Pradesh
vernment Memo.No. 1462229/Ser.I/A1/2024, School Edu
2.06.2025 Government of Andhra Pradesh.
sentation of Smt. Chaitanya Jaini, Deputy Director
Director of School Education, Telangana, Hyd
Ser-I/2021, dated: .06.2025
&&&&

### -నూతన డీఈవోగా మొండయ్య

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:

మొన్న కరీంనగర్ మున్సిపాలిటీ,నేడు విద్యాశాఖ. ఇలా కరీంనగర్ జిల్లాలో అధికారుల మధ్య విబేధాలు తారస్థాయికి చేరినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.. 22జూలై 2025న కరీంనగర్ డీఈవోగా(డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్) చైతన్య జైనీనీ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.ఆమె బాధ్యతలు స్వీకరించి,సరిగ్గా రెండు నెలలు పూర్తికాక ముందే 30 రోజులు సెలవుల్లో వెళ్ళడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి...సాధారణంగా ఏ అధికారి అయిన సెలవుల్లో వెళ్తే ఆ అధికారి వచ్చే వరకు అర్హులైన మరో ఉద్యోగికి ఇంచార్జి బాధ్యతలు అప్పగిస్తారు..కానీ కరీంనగర్ జిల్లా విద్యా శాఖ అధికారి సెలవు పెట్టడంతో ఏకంగా ఆ అధికారి స్థానంలో వేరే అధికారికి పోస్టింగ్ ఇస్తూ గురువారం ఉత్తర్వులు వెలువడటం విశేషం..నూతన డీఈవోగా శ్రీరామ్ మొండయ్యను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు..జిల్లా అధికారుల మధ్య విభేదాల కారణంగానే గత డీఈవో సెలవులపై వెళ్లినట్లు జిల్లా విద్యాశాఖలో ఆరోపణలు ఉన్నాయి..ఈ విషయంపై విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు స్పందిస్తే ఏం అవుతుందో ఏమో అని ఆందోళనలో ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి..ఏది ఏమైనప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారిని రెండు నెలలు గడవక ముందే విధుల నుంచి తప్పించి,నూతన విద్యాధికారిని నియమించడంపై అనేక అనుమానాలు విద్యాశాఖలో వ్యక్తం అవుతున్నాయి.. ఈ విషయంపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి...

# మెట్‌పల్లి వార్త



## ఎరువుల విక్రయాలలో నిబంధనలు పాటించాలి

### -వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఎరువుల విక్రయాలలో నిబంధనలు పాటించాలని కోరుట్ల డివిజన్ వ్యవసాయ సహాయ సంచారకులు రమేష్ అన్నారు.ఇబ్రహీంపట్నం మండలంలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో గురువారం కోరుట్ల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ అకస్మిక తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ ఈపాస్ లో ఎరువుల అమ్మకాలను పరిశీలించారు. ఎరువుల విక్రయాలలో నిబంధనలు తప్పకుండా పాటించాలి అని నిర్వాహకులకు సూచించారు. ఎరువుల అమ్మకాలు తప్పనిసరిగా ఈపాస్ ద్వారా చేపట్టాలి అని తెలిపారు. అమ్మకాలకు సంబందించిన రిజిస్టర్ తప్పనిసరిగా మెయింటెయిన్ చేయాలి అని, లేనిచో ఫర్టిలేజర్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందాని వివరించారు. రైతులకి అవసరం మేరకే యూరియా విక్రయించాలని అధిక మొత్తం లో కొందరికే ఇవ్వరాదు అని తెలిపారు. అలాగే రైతులు కూడా అవసరం మేరకే యూరియా కొనుగోలు చేసి కృత్రిమ కొరత సృష్టించకుండ సహకరించాలి అని కోరారు .కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, సొసైటీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలతో వైద్య సేవలు

### -పశువైద్య కళాశాల డాక్టర్ దాసరి శ్రీనివాస్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పశువైద్య శిబిరాల నిర్వహనతో పశువులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని పశువైద్య కలశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ అన్నారు.పశువైద్య, పశుసంవర్థక శాఖ,పశువైద్య కళాశాల కోరుట్ల,జాతీయ సేవా పథకం అధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని పట్టణంలోని ఆరపేట లో గురువారం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కూన గోవర్ధన్ లు ప్రారంభించారు.పశు వైద్య శిబిరంలో భాగంగా ఆవులు, గేదెలకు చూడి పరీక్షలు,గర్భకోశ వ్యాధి చికిత్సలు,పొదుగు వాపు వ్యాధి,అనారోగ్యం ఉన్న గొర్రెలు, మేకల్లో చికిత్స అందించడం జరిగింది.అలాగే పేడ పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేసి నట్టల నివారణ మందులు పంపిణి చేయడం జరిగింది.ఇందులో భాగంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్,ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సుష్మ,ప్రొఫెసర్లు డాక్టర్ సునీల్ ఆనంద్,డాక్టర్ విశాల్, డాక్టర్ సురేష్,డాక్టర్ రవికాంత్ పశువుల్లో వర్షాకాలంలో వచ్చే వ్యాధులు,నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలోపశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య, రమాదేవి,ఆఫీస్ సబర్డినేట్ దిలీప్,మోహన్ గ్రామస్తులు, పాడిరైతులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలి

ఇల్లంతకుంట,ప్రభాతవా

మండల రైతులు ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలని మొక్కజొన్న పరిశోధన స్థానం హైదరాబాద్ మరియు తెలంగాణా రైతు విజ్ఞాన కేంద్రం కరీంనగర్ శాస్త్రవేత్తల బృందం పేర్కొంది.ఇల్లంతకుంట మండలం లోని గాలిపల్లి, ముస్కాన్ పేటలో రైతులు వేసిన మొక్క జొన్న పంటలను గురువారం పరిశీలించారు.ప్రస్తుతం మొక్కజొన్న పంట సాగులో రైతుల సమస్యలను తెలుసుకొని నివృత్తి చేశారు.పంటకు వచ్చే కత్తెర పురుగు నివారణకు క్లోరాంత్రానిప్రోల్ 0.3 మి .లీ. ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు.అదే విధంగా నత్రజని మరియు పొటాష్ ఎరువులని సిఫారసు మేరకు తప్పకుండా పూతదశలో కూడా వేసుకొని అధిక



దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మొక్కజొన్న పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు సుశీల,భద్రూ,అనూష, శ్రావణి మరియు జిల్లా తెలంగాణా రైతు విజ్ఞాన కేంద్రం కరీంనగర్ కోఆర్డినేటర్ హరికృష్ణ,ఏవో సురేష్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

## సాయుధ విప్లవాల గడ్డ గాలిపెల్లి



ఇల్లంతకుంట,ప్రభాతవార్త

తెలంగాణ సాయిధ రైతాంగ పోరాట విప్లవానికి గాలిపెల్లి గ్రామం పెట్టింది పేరు అని సీపీఐ జాతీయ వర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. వారోత్సవాలలో భాగంగా గాలిపెల్లి ముద్దుబిడ్డ మాజీ పార్లమెంట్,శాసన సభ్యులు కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి స్థూపాలకు గురువారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మంద అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా,ఫ్యూడల్ ప్రభువుల అణచివేత దోపిడీలకు వ్యతిరేకంగా జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎల్లారెడ్డి ముందు వరుసలో నిలిచారన్నారు.మాతృ భాష కోసం,భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి,మట్టి మనుషులు చేసిన తిరుబాటు ధిక్కార స్వరం. "బాంచన్ దొర కాల్మొక్త" అన్న వెట్టి మనిషి "దొర ఏందిరో నీ దొరతనం ఏందిరో" అంటూ బందూకులు పట్టిన కమ్యూనిస్టు పోరాట పటిమ అన్నారు. హైదరాబాద్ సంస్థాన రాజు ముస్లిం అయినప్పటికీ జమీందార్లు, జాగీర్దార్లు,భూస్వాములు దాదాపు 90 శాతం హిందువులేనని, నిజాం నవాబుకు గులాములుగా వ్యవహరించడమే గాక నిజాంను మించిన దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోయడం, మహిళలను వివస్త్రలుగా చేసి ఊరేగింపులు చేయడం జరిగిందన్నారు. ప్రఖ్యాత జర్నలిస్టు షోయబుల్లా ఖాన్‌ను హైదరాబాద్ నడిబజారులో రజాకార్లు క్రూరంగా చంపారని గుర్తు చేశారు.ఈనాటి ఖమ్మం జిల్లా ఆనాటి వరంగల్ జిల్లాలో రజబ్ ఆలి లాంటి యోధులు నిజాం రాచరికానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని కొనియాడారు.సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన త్రిమూర్తులు రావినారాయణరెడ్డి,బద్ధం ఎల్లారెడ్డి,మఖ్దూంమోహినుద్దీన్‌ల విగ్రహాలను ట్యాంక్ బండ్‌పై ఒకే చోట ఏర్పాటు చేయాలని,దొడ్డి కొమరయ్య, షేక్ బంధగీ,బొమ్మగాని ధర్మభిక్షం,చాకలి ఐలమ్మ లాంటి వీరుల విగ్రహాలను ముఖ్య కూడల్లలో అలాగే మండల కేంద్రంలో బద్దం ఎల్లరెడ్డి గారి విగ్రహం ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, కార్యవర్గ సభ్యులు గుంటి వేణు,కేవీ అనుసూర్య,కడారి రాములు,మీసం లక్ష్మణ్ ,మండల కార్యదర్శి తిపిరెడ్డి తిరుపతి రెడ్డి, జిల్లా నాయకులు సావనపల్లి మల్లేశం,భూమిరెడ్డి,పెండల అధిత్య,బండారి చందు తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల సాకారానికి ఓటింగ్‌తో అభిప్రాయ సేకర కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు

సిఐటియుఎస్‌సిఇయూ ఏరియా సెక్రటరీ కుంట ప్రవీణ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికులకు సొంతింటి కల సాకారానికి ఓటింగ్‌తో అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని సంస్థ వ్యాప్తంగా సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎస్‌సిఇయు) ఆధ్వర్యంలో గురువారం చేపట్టారు. ఇందులో భాగంగా ఆర్జీ 2 ఏరియాలో అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద యూనియన్ ఆర్జీ 2 సెక్రటరీ కుంట ప్రవీణ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల కార్మికులు మహిళా ఉద్యోగులు, రెస్ట్‌లో ఉన్న కార్మికులు కూడా వచ్చి ఓటు వేయడం జరిగిందని, సిఐటియు చేస్తున్న బ్యాలెట్ ఓటింగ్ పోరాటాలను విచ్చిన్నం చేయడం కోసం కొన్ని కార్మిక సంఘాలు, యాజమాన్యం శతవిధాలుగా ప్రయత్నించినప్పటికీ మైన్స్ మీద బ్యాలెట్ బాక్సులు పెట్టనివ్వకుండా ఇబ్బంది పెట్టినా కూడా బ్యాలెట్ బాక్సులు గేట్ బయట పెట్టిన కార్మికులు స్వచ్ఛందంగా, ఉత్సాహంగా అభిప్రాయ సేకరణ ఓటింగ్‌లో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ నెల 12న కూడా ఈ కార్యక్రమం ఉంటుందని, మొదటి రోజు పాల్గొనని వారు, రెండవ రోజు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వినయ్, ఉపాధ్యక్షులు వెంకన్న, బ్రాంచ్ ఆర్గనైజర్ సెక్రెటరీ సంపత్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, ఫిట్ సెక్రటరీలు సారంగం, శ్రావణ్, వినేష్, రాజేందర్, శివకుమార్, సాంబరావు, భూమయ్యా, లక్ష్మీరాజం,తిరుపతి, ప్రేమ్ కుమార్, శ్రీహరి, ప్రశాంత్, రాజేష్, వినయ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మకు ఘన సన్మానం

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన తాళ్లపల్లి పోచమ్మ భర్త పేరు మైసయ్య 110 సంవత్సరాలు పోచమ్మకు ఐదుగురు బిడ్డలు ఐదుగురు కొడుకులు 110 సంవత్సరాలు నిండిన పోచమ్మను మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటగిరి పాపయ్య ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి అంజయ్య, తాళ్లపల్లి దుర్గయ్య, తాళ్లపల్లి రామస్వామి, గాజుల సమ్మయ్య, మహేందర్, శంకర్,రాజు, స్వామి, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు

## వృత్తి శిక్షణ పొందిన మహిళలకు పరీక్షలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 సేవా సమితి ఆధ్వర్యంలో 2024!!25లో ఖాధీ గ్రామోద్యోగ మహో విద్యాలయ రాజేంద్రనగర్ హైదరాబాద్ వారిచే నిర్వహించిన 18 వృత్తి శిక్షణ తరగతుల్లో శిక్షణ పొందిన మహిళలకు స్థానిక ఆర్‌సిఓఎ క్లబ్‌లో గురువారం పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరై పరీక్షల పత్రాలను అభ్యర్థులకు అందజేసి, పరీక్షలను ప్రారంభించారు. ఈ పరీక్షలకు 581 మందికి గాను 403 మంది హాజరై పరీక్షలు వ్రాశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి అందించే వృత్తి శిక్షణలు నేర్చుకొని ప్రావీణ్యం సాధించి స్వంతంగా యూనిట్స్ నెలకొల్పుకొని స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. పరీక్షలు వ్రాసిన వారికి త్వరలో సర్టిఫికేట్స్ కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, సేవా కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ హన్మంతరావు, లేడీస్ క్లబ్ సెక్రటరీ శ్రీమతి శిరీష, ఖాధీ గ్రామోద్యోగ మహా విద్యాలయ కోఆర్జినేటర్ డి.శివకుమార్, సేవ సమితి కోఆర్డినేటర్ మేడి తిరుపతి తదితరులున్నారు.




## టీజీపీఎస్సీ దిష్టిబొమ్మ దగ్ధం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



టీజీపీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయాలని సబ్బని హరీష్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని గాంధీ చౌక్ లో టీజీపీఎస్ దిష్టిబొమ్మ బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో సబ్బని హరీష్ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు చేస్తున్న అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టింపులకు పోకుండా హైకోర్టు డివిజన్ బెంచికి సుప్రీంకోర్టుకు వెళ్ళవద్దని అభ్యర్థులకు న్యాయం చేయాలని అన్నారు .కొత్త కమిషన్ ఏర్పాటు చేసిన తర్వాతనే గ్రూప్ వన్ ఉద్యోగాలు భర్తీ చేయాలి అన్నారు.బీసీ విద్యార్థులకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఉద్దేశం నియామకాల ప్రక్రియ చేపట్టాలి ప్రజా ఫలనా అని మాట్లాడుతున్న కాంగ్రెస్ సర్కార్ విద్యార్థులపై నిరుద్యోగులపై తీవ్రమైన నిర్బంధాన్ని విధిస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేయాలని చూస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త నిబద్ధతతో పని చేయాలనీ ఓ బీ సి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆడిచర్ల రాజు పిలుపునిచ్చారు.అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో మండల కేంద్రములో గురువారం జరిగిన సమావేశములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సేవ పక్షం2025 మండల కన్వీనర్ మేకల మల్లేశం,మండల కో కన్వీనర్ కొలనూరు ముత్తవ్వ, గైని శ్రీనివాస్,మామిడి హరీష్,బత్తిని స్వామి,గుంటి మహేష్,చింతలపల్లి శ్రీనివాస్,అశోక్,లంకోజు చంద్రం, పినికాశి అనిల్,తుమ్మనపల్లి కమలాకర్ రావు,పిల్లి గోపాల్,చక్రాల కార్తీక్,పయ్యావుల బాలయ్య పాల్గొన్నారు.

## సర్టిఫికేట్స్ ప్రదానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి సిఎస్ఆర్‌లో భాగంగా పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు వోల్వో డంప్ ట్రక్ డ్రైవింగ్ శిక్షణను ఆర్జీ 1లోని టిటిఎస్‌లో ఇచ్చారు. ఇందులో శిక్షణ పొందిన 51 మంది నిరుద్యోగ యువకులకు ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ గురువారం సర్టిఫికేట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌డి జిఎం వెంకట్ రెడ్డి, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరి ఆరెల్లి పోశం, ఏజంట్ ఎల్.రమేష్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, టిటిసి మేనేజర్ అశోక్ కుమార్, జివిటిసి మేనేజర్ దినిల్ కుమార్, వోల్వో సంస్థ అధికారులు హరిబాబు, సుహాన్ తదితరులున్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

◆ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అవకతవకలు జరగవద్దు

◆విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

◆అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం రోజున జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని నియోజకవర్గం ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఏఈ, డి ఈ లు మండల స్పెషల్ అధికారులు, క్లస్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పెంచాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలి అన్నారు ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి 100 శాతం సబ్సిడీ క్రింద ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల కొరకై ఇసుక ఇసుక లభిస్తుందని జగిత్యాల ప్రాంతంలో కొత్తగా ఇసుక బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని లబ్ధిదారులకు తెలియజేయాలని కోరారు. ఇటుక కంకర బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్ల లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్. మండల అధికారులతో మరియు మున్సిపల్ అధికారులు నియోజకవర్గం ప్రత్యేక అధికారులు మండల క్లస్టర్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇచ్చిన గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం పెంచే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు ఇట్టి విషయాన్ని తెలియజేయాలని మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీ లు కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు రాని లబ్ధిదారుల స్థానంలో కొత్తవారిని ఎంపిక చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఆర్థిక పరమైన సమస్యలుంటే ఐకేపీ, మెప్మా సహకార సంఘాల ద్వారా రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. మార్కింగ్, బేస్మెంట్, స్లాబ్ లెవెల్ నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఎటువంటి అవంతరాలకు తావు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టర్ బిఎస్ లత, జగిత్యాల, కోరుట్ల, మెట్టుపల్లి ఆర్డీవో లు, మధుసూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్. డిపివో మదన్మోహన్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తుల చేపట్టాలని మాజీ మంత్రి

## తాటిపర్తి జీవన్‌రెడ్డికి చలిగల్ గ్రామస్తుల వినతిపత్రం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామ రైతులు ఏ వన్ చికెన్ సెంటర్ నుండి రామాలయం వెళ్లే మార్గంలో అధిక వర్షాలకు వరదకు రోడ్ డ్యామేజ్ కావడంతో రోడ్ మరమ్మత్తులు చేపించాలని గ్రామ రైతులు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా రైతులు యువకులు జీవన్ రెడ్డితో మాట్లాడుతూ గతంలో మీరు వేసిన రోడ్డు ఇప్పటికి మరమ్మతులు మీరు చేయించినదే తప్ప గత పది సంవత్సరాలలో రోడ్డు మరమ్మత్తులు జరగలేదు అని మళ్లీ రోడ్ మరమ్మతులు మీరే చేయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జీవన్ రెడ్డి చల్ గల్ గ్రామంలో ప్రతి పని నేను చేశాను ఇంకా ఏది ఉన్న గ్రామానికి నా వంతుగా పని చేస్తానని అన్నారు. రోడ్ మరమ్మతులకు నిధులు సమకూర్చడానికి కృషి చేస్తానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి రైతులకు గ్రామస్తులకు తెలిపారు.

## ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి రాష్ట్ర స్థాయిలో 28వ ర్యాంకు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోనిఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల జగిత్యాలలో 2020 22వ సంవత్సరంలో సి ఈ సి చదువుకున్న పూర్వ విద్యార్థి దేశవేణి రాజేష్ తెలంగాణ రాష్ట్ర స్థాయి సిపిజిఈటి ద్వారా ఎంఏ పొలిటికల్ సైన్స్ లో 28వ ర్యాంక్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో చదువుకునే అవకాశాన్ని పొందినందుకు గాను అధ్యాపకులు ప్రిన్సిపల్ అభినందించడం జరిగింది. పీజీ పూర్తి చేసి డిగ్రీ స్థాయిలో రాజనీతి శాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా చేరాలని లక్ష్యంగా చదువుతున్నట్టుగా విద్యార్థి తెలిపాడు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు కంకణాల శ్రీనివాస్, కామర్స్ లెక్చరర్ రాజేశ్వరి ఇతర అధ్యాపకులు మరియు ప్రిన్సిపాల్ దాసరి నాగభూషణం పాల్గొన్నారు.

## పెన్షనర్ల సంఘాలకూ గుర్తింపు నివ్వాలి

### -టీ పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలపై చర్చించడానికి పెన్షనర్ల సంఘాలకూ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో పాల్గొనడానికి గుర్తింపునివ్వాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 2014లో రద్దు చేసిన అప్పటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు గుర్తింపు నివ్వడంతో పాటు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, అసోసియేట్ అధ్యక్షుడు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు వెలముల ప్రకాష్ రావు, దిండిగాల విఠల్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎం.డి.యాకూబ్, సత్యనారాయణ, సయ్యద్ యూసుఫ్, టి.ఎం.డి.ఇక్బాల్, విజయలక్ష్మి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అంశాలు.. పౌర హక్కులు.. పోలీస్ చట్టాలపై కల్లెడ గ్రామస్తులకు అవగాహన



జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో జరిగిన కుల బహిష్కరణ సంఘటనను ఉద్దేశించి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కల్లెడ గ్రామంలోని ప్రజలకు పౌర హక్కులు సామాజిక అంశాలు పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో గురువారం రోజున జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ సి.ఐ సుధాకర్ ఆధ్వర్యంలో రూరల్ తహసీల్దార్ తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ మన రాజ్యాంగం అందరికీ సమాన హక్కులను కల్పించిందని వాటి విలువలను కాపాడుకుంటూ అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు సామాజిక వివక్ష కుల వివక్ష, మత వివక్షను నివారించాల్సిన అవసరం ఉంది అన్నారు ప్రతి ఒక్కరూ చట్టాల పట్ల గౌరవం చూపుతూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కులం మతం లేదా లింగం ఆధారంగా వివక్ష చూపడం చట్టవిరుద్ధమని ఇటువంటి చర్యలకు కఠిన శిక్షలు ఉంటాయని శిక్షలకు సంబందించిన చట్టాల్లో వున్నా సెక్షన్స్ ను ప్రజలకు అవగాహన కల్పించారు సమాజంలో ఎదురయ్యే సమస్యలు నేరాలు చట్ట ఉల్లంఘనలకు సంబంధించిన విషయాలను వివరిస్తూ అందరు ఐకమత్యం ఉండాలని గ్రామస్తులకు వివరించారు గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చిన పోలీసులను సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్.ఐ సదాకర్ రూరల్ ఎమ్మార్వో కె. వరందన్ ఆర్ ఐ లు భూమన్న పాంసుద్దీన్ గ్రామస్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎమ్మెల్యేని కలిసిన చలిగల్ గ్రామస్తులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ చలిగల్లో ఏవన్ చికెన్ సెంటర్ నుండి ముదిగంపల్లి ఎస్సీ కాలనీ మహా లక్ష్మి ఆలయం వరకు రోడ్డు పాడై ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది అని రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి రెడ్డి సంఘం వద్ద వరదలకు రోడ్డు తెగిపోగా అట్టి రోడ్డును బాగు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను అంచనాలు రూపొందించాలని ఆదేశించారుఈ కార్యక్రమంలో చలిగల్ గ్రామ ప్రజలు కుల సంఘాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## 50వేల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ తిప్పన్న పెట్ గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 50వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆరుముల్ల పవన్ జుంబర్తి శంకర్ జుంబర్తి రాజకుమార్ కూతురు రాజేష్ అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ సన్మానించిన సిపి గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ లో ఓ మహిళ ఆటోలో మరచిపోయిన నాలుగు తులాల బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్ ను డ్రైవర్ తిరిగి ఇచ్చి నిజాయితీ చాటుకున్నాడు. తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కనకం రాజేందర్(40)ను పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం అభినందించి సన్మానించారు. గత ఆదివారం వేములవాడ నుండి కరీంనగర్ కు వచ్చిన ఒక మహిళ గీతాభవన్ వద్ద ఆటో దిగి ఆసుపత్రికి బయలుదేరిన క్రమంలో తన బ్యాగ్ ను ఆటోలో మరిచిపోయింది. బ్యాగ్ ను గమనించిన ఆటో డ్రైవర్ రాజేందర్ వెంటనే ఆమెను దింపిన స్థలానికి తిరిగి వెళ్లి బ్యాగ్ ను అప్పగించారు. బ్యాగ్ లో నాలుగు తులాల బంగారు ఆభరణాలు, కొంత నగదు ఉన్నట్లు సదరు మహిళ తెలిపారు. తన కుటుంబంలో ఒకరు



అనారోగ్యంతో ఉన్నందున, ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టడానికి తీసుకెళ్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ రాజేందర్ నిజాయితీని గుర్తించిన సిపి గౌష్ ఆలం గురువారం కార్యాలయానికి పిలిపించి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి సత్కరించారు.

## దేవంపల్లి గురుకులంలో వైద్య శిబిరం

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో గురువారం వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జ్ డాక్టర్. వెంకటేష్ గురుకులంలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేపట్టారు. గురుకులంలో గజ్జి, తామర మొదలగు చర్మ వ్యాధులతో భాధ పడుతున్న విద్యార్థులకు తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జగన్, ఎం ఎల్ హెచ్ పి దివ్య, ఏఎన్ఎం విజయలక్ష్మి , స్కూల్ హెల్త్ కేర్ టెకర్ హరిణి, ఆశ వర్కర్లు సుమలత, రమ పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో 17 నుంచి సేవాపక్వాడా

మోడీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రధాని నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని బిజెపి ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవాపక్వాడ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య తెలిపారు. పెద్దపల్లిలోబుధవారం బిజెపి జిల్లా కార్యాలయంలో సేవా పక్వాడ కన్వీనర్లు, కోకన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజులపాటు జరిగే సేవ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు, రక్తదానం, ఆరోగ్య శిబిరాలు, మేధావుల సదస్సులు, మోడీ జీవితంపై ప్రదర్శనలు, క్రీడా పోటీలు, చిత్రలేఖనం పోటీలు, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని దిశా నిర్దేశం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశంలో బిజెపి సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అద్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, కందుల సంధ్యారాణి, కన్వీనర్లు, కో కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కొమురయ్యను నాయకులు ఘనంగా సత్కరించారు.

## సైబర్ క్రైమ్ స్టేషన్ ఎస్హెచ్ఓగా డీఎస్పీ కోత్వాల్ రమేష్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్హెచ్ఓ (స్టేషన్ హౌస్ ఆఫీసర్) గా డీఎస్పీ కోత్వాల్ రమేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన డీఎస్పీ వరాల నరసింహారెడ్డి హైదరాబాద్ సిసిఎస్ కి బదిలీ కావడంతో, ఆసిఫాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్‌లో డీఎస్పీగా పనిచేసిన కోత్వాల్ రమేష్ ని కరీంనగర్‌కు నియమించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం, డీఎస్పీ కోత్వాల్ రమేష్ కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ డిసిపి, ఇతర ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. 1996 బ్యాచ్‌కు చెందిన సబ్ఇన్‌స్పెక్టర్ (శ్రీ.) అధికారి అయిన రమేశ్ పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి, విశేషమైన అనుభవాన్ని సంపాదించారు. కరీంనగర్‌లో సైబర్ నేరాల నియంత్రణకు మరింత పటిష్టమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు.

పథకంపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలి

## రామగుండం నగర ఇన్‌ఛార్జి కమిషనర్‌కు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం నగర ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీకి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. కుటుంబ యాజమాని పోషణ కోసం ఆదాయం సంపాదించే వ్యక్తి ఏ్కదెనా సందర్భంలో మరణిస్తే కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ లబ్ధి పథకం (ఎన్ఎఫ్‌బిఎస్) ద్వారా రూ.20 ఆర్థిక సహాయం అందించి నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. ఈ పథకం గూర్చి ప్రజలకు సరైన అవగాహన లేక కుటుంబ పెద్దని కోల్పోయిన నిరుపేదలు సహాయం పొంద లేకపోతున్నారని తెలిపారు. ప్రయోజనం ఉన్న పథకానికి ప్రచారం లేక నిరుపేద కుటుంబాలు నష్టపోతున్నాయని తెలిపారు. అవగాహనా లేమితో అర్జీలకు బాధితులు ముందుకు రాకపోవడంతో సెర్ప్‌లో రూ.60కోట్ల నిధులు మురుగుతున్నాయని తెలిపారు. అవగాహన కల్పించే విధంగా పెద్దపల్లి జిల్లాలోని ప్రతి మండల, మున్సిపల్ కార్యాలయాలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రేణికుంట్ల నరేంద్ర, గుండ్ల మల్లికార్జున్, శ్రీధర్ తదితరులున్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను అధికారికంగా నిర్వహించాలి

సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజు డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సిపిఐ నగర కార్యదర్శి కే.కనక రాజ్ డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సభ సిపిఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ సాయుధ పోరాట యోధుల చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్‌లు పూల మాలలు వేశారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ చారిత్రక పోరాటాన్ని బిజెపి హైజాక్ చేయాలని చూస్తున్నదని, కమ్యూనిస్టులు రజాకార్లతో చెలిమి చేశారని అబద్ధపు ప్రచారాలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నదని ఆరోపించారు. చరిత్ర తెలియని బిజెపి నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తే చరిత్రహీనులుగా మిగులుతారని వారన్నారు.

# కరీంనగర్ వార్త

## వీర నారీ చాకలి ఐలమ్మ కు ఘన నివాళ్ళు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



తిమ్మాపూర్ మండల కేంద్రంలో చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూల మాలవేసి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కొనేటి నాగమణి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన చిట్యాల ఐలమ్మ 40 వ వర్థంతి సందర్భంగా తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో మహిళలందరూ పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజు ఇప్పటికి ఎదో ఒక చోట మహిళలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘంఐద్వా నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా టౌన్ ప్రధాన కార్యదర్శి జిల్లా నాయకురాలు పాండురంగ దేవేంద్ర మాతంగి సుమలత పద్మ జ్యోతి కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలపై అవగాహన కార్యక్రమం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:




కరీంనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు కొత్తపల్లి మండలం, ఆసిఫానగర్, బావుపేట్ గ్రామంలో వ్యర్థాల అవగాహన కార్యక్రమాలను గురువారం నిర్వహించినట్లు స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ సహాయక క్షేత్రాధికారి శ్రీనాథ్‌తో సహా గ్రామస్తులు, పారిశుద్ధ్య కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో కాలుష్యాన్ని నివారించడం, సహజ వనరులను పరిరక్షించడం, గ్రామంలో వాతావరణ మార్పులను తగ్గించడం ద్వారా ప్రజారోగ్యాన్ని పర్యావరణాన్ని కాపాడటానికి వ్యర్థాల నిర్వహణపై అవగాహన తీసుకురావడం కార్యక్రమం ముక్య ఉద్దేశ్యం గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

## సర్టిఫికేట్స్ ప్రదానం

గోదావరిఖని, ప్రభాతవార:



సింగరేణి సిఎస్ఆర్‌లో భాగంగా పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు వోల్వో డంప్ ట్రక్ డ్రైవింగ్ శిక్షణను ఆర్జీ 1లోని టిటిఎస్‌లో ఇచ్చారు. ఇందులో శిక్షణ పొందిన 51 మంది నిరుద్యోగ యువకులకు ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ గురువారం సర్టిఫికేట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్‌డి జిఎం వెంకట్ రెడ్డి, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరి ఆరెల్లి పోశం, ఏజంట్ ఎల్.రమేష్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, టిటిసి మేనేజర్ అశోక్ కుమార్, జివిటిసి మేనేజర్ దినిల్ కుమార్, వోల్వో సంస్థ అధికారులు హరిబాబు, సుహాన్ తదితరులున్నారు.

# జమ్మికుంటలో వాణిజ్య పన్నుల శాఖ అధికారుల విస్తృత తనిఖీలు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్‌లోని ప్రముఖ వ్యాపారకేంద్రమైన జమ్మికుంట పట్టణంలో గురువారం జిల్లా వాణిజ్య పన్నుల శాఖ అధికారులు రెండు వాహనాలలో వచ్చి, రెండు గ్రూపులుగా విడిపోయి, పట్టణంలోని పలు షాపులలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని గణేష్ జనరల్ స్టోర్ ఆండ్ కిరాణం, మరో షాపు వెంకటరమణ



ట్రేడర్స్ లో పట్టణ ప్రజల ఫిర్యాదుల మేరకు రెండు గంటల పాటు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎసిటివో వి మాదయ్య తన సిబ్బందితో వ్యాపారులు కొంత కాలంగా కొనుగోలు చేసిన బిల్లులు వినియోగదారులకు అమ్మిన బిల్లులను సిబ్బందితో నిశితంగా తనిఖీలు నిర్వహించారు.



జమ్మికుంట పట్టణంలో అనేక షాపుల యాజమాన్యాలు ప్రభుత్వానికి చెల్లించవల్సి న పన్నులు చెల్లించడంలేదని, ఎక్కువ శాతం జిరో వ్యాపారాలు చేస్తున్నట్లు తమ కార్యాలయానికి ఫిర్యాదులు అందాయని, ఈ మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. పట్టణంలో చీకటి వ్యాపారాలు చేసే వ్యాపారుల చిట్ట ప్రజల సహాకారంతో తమ చేతికి అందిందని ఈ మేరకు తనిఖీలు ముమ్మరం చేసామన్నారు. పలు షాపులలో కొనుగోళ్ల బిల్లులు సక్రమంగా లేకపోవడం, వస్తువుల అమ్మకం బిల్లులు అంతకన్న లేకపోవడంతో చాలా వ్యత్యాసం కనిపిస్తుందని ఇక్కడి పరిస్థితులను ఆదారాలతో యుక్తంగా పై అధికారులకు నివేదిక అందించి షాపులను యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటూ, షాపులను సీజ్ చేస్తామని ఎసిటివో వెల్లడించారు. వాణిజ్య పన్నుల శాఖ అధికారులు జమ్మికుంట పట్టణంలో తనిఖీలు నిర్వహిస్తున్న సంఘటన ఇటు జమ్మికుంట పట్టణంలోను, అటు హుజురాబాద్ పట్టణంలోను దావనంలా వ్యాపించడంతో వ్యాపార వర్గాలు ఒక్కసారిగా అప్రమత్తమై కొన్ని చోట్ల షాపులు మూసుకుని తాళాలు వేసుకుని వెళ్లిపోయినట్లు తెలియవచ్చింది. ఈ తనిఖీలలో వాణిజ్య పన్నుల శాఖ అధికారులు జి భిక్షపతిలతో పాటు పలువురు అధికారులు తనిఖీలలో పాల్గొన్నారు.

# డ్రగ్స్‌తో కుటుంబాలు నష్టం....

## -- పల్లెల్లో కూడా సైబర్ నేరాలు

## -- ప్రజలకు ఏసిపి ప్రశాంత్ రెడ్డి సూచనలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

డ్రగ్స్ మహమ్మారి వల్ల కుటుంబాలు నష్టపోతున్నాయని, కుటుంబాలను కాపాడుకోవాలని కాజీపేట ఏసిపి పింగళి ప్రశాంత్ రెడ్డి కోరారు. గురువారం

హన్మకొండ జిల్లా కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో కాజీపేట ఏసిపి పింగళి ప్రశాంత్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా గంజాయి లేదా మత్తు పదార్థాలు అమ్మినా, కొనుగోలు చేసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. పల్లెల్లో కూడా సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, ఉద్యోగాలు, అధిక లాభాల పెట్టుబడులు, ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని వివరించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే మెసేజులు, కాల్స్ కు స్పందించవద్దని సూచించారు. ఆన్‌లైన్ లో లోన్లు తీసుకోవద్దని, అమ్మాయిలు, మహిళలు సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు పోస్ట్ చేయవద్దని చెప్పారు. మార్ఫింగ్ ద్వారా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆర్థిక నేరాలు పెరిగిపోతున్నాయని, చైన్ సిస్టమ్ బిజినెస్ లో పడిపోవద్దని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ ఉచ్చులో పడకుండా ఉండగలమని ఏసిపి ప్రశాంత్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో మండల ముఖ్య అధికారులు తహశీల్దార్ సురేష్, ఎంపిడిఓ బాబు, సిఐ హరికృష్ణ, ఎస్ఐలు వీరభద్ర రావు, మధు లు పాల్గొన్నారు.




# కమలాపూర్ ఎస్సీ వసతి గృహ విద్యార్థులకు వైద్య పరీక్షలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలోని ఎస్సీ, వసతి గృహంలోని 40 మంది విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. కమలాపూర్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమ్య విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే దోమల నివారణలో భాగంగా వసతి గృహం లోని ప్రతి గదిని, మరుగుదొడ్లను మలండియన్ స్ప్రే చేయించారు. అదే విధంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తాగేందుకు కాచి చల్లార్చిన నీటిని, వేడి ఆహారాన్ని ఇవ్వాలని వైద్యురాలు హాస్టల్ వెల్ఫేర్ అధికారి రాజన్న కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు కవిత, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఒగ్గు కళాకారుడు మృతి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ ఒగ్గు కళాకారుడు చెవుల రాజు (40) గురువారం గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల మేరకు.... గురువారం రాజు గుండెనొప్పి వస్తుందని తెలపడంతో వెంటనే 108లో హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు రాజును చూసి అప్పటికే అతడు మృతి చెందాడని తెలిపారు. ఎంతో మందికి ఒగ్గు కలలో ప్రావీణ్యం వచ్చే విధంగా నేర్పించాడు. ఆయన మృతి పట్ల పలువురు కళాకారులు సంతాపం వ్యక్తం చేశారు.

# శిశు మందిర్ లోమాతృ భారతి సమ్మేళనం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

పట్టణం లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మహిళలతో సన్నాహక సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల పోషకులు హాజరై మాట్లాడుతూ నేటి



సమాజంలో తల్లుల పాత్ర, పిల్లలకు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కల్పించడం, పిల్లల ప్రవర్తనకు తల్లులు ఎలా మార్గదర్శకత్వం వహించాలి అనే అంశాలు, స్త్రీ మూర్తుల సప్త శక్తుల గురించి, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ వస్తువుల వాడకం, తల్లుల బాధ్యతలపై, పిల్లల కట్టు, బొట్టు, వస్త్రధారణ విషయాలపై మాతృ మూర్తులు తమ అభిప్రాయాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోబండారి కమలాకర్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శిసాంబ శివరావు, సిద్ధిపేట జిల్లా కార్యదర్శిమాతృ భారతి, ప్రభారి కాటం రవీందర్, కరినగర్ విభాగ్ శైక్షణిక ప్రముఖ్‌బాజోజు శ్రీనివాస్, జిల్లా సహ కార్యదర్శివనపర్తి చంద్ర మోహన్, పాఠశాల ప్రబంధ కారిణి కార్యదర్శి అందె శివ ప్రసాద్, కోశాధికారి నీలి శ్రీనివాస్, కొత్త సందీప్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభ పోటీల్లో విజేతలకు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఇమ్రాన్ ఖాన్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని



ఇమ్రాన్ ఖాన్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గంగ ప్రసాద్, అధ్యాపకులు నటరాజన్, హబీబ్, అక్కినేని శ్రీనివాస్, సాదిక్, షేక్ ఫాతిమా, అహ్మద్, రహమత్, సంజీవ్ ప్రసాద్, లెక్చరర్స్ , కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

# డిజిటల్ భోధనపై కాంప్లెక్స్ సమావేశం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

ప్రాథమికోన్నత స్థాయి ఇంగ్లీష్ సబ్జెక్ట్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జరిగింది. కోరుట్ల,



కథలాపూర్ మండలాల ప్రాథమికోన్నత స్థాయి ఇంగ్లీష్ ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో డిజిటల్ లైబ్రరీ ల వినియెగం,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు, సబ్జెక్ట్ ల వారి సామర్థ్యాలు, ఇంగ్లీష్ చదవడం, రాయడం, వాక్యాల నిర్మాణము, పదజాలం కూర్పు గురించి రిసోర్స్ పర్సన్స్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ధరందిప్, హరనాథ్, సంజీవ్ రెడ్డిలు ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్, ఉపాధ్యాయులు, సి.ఆర్.పి లు పి.గంగాధర్, జ్యోతిలు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఆదాయం I లక్ష 50వేలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో గురువారం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపు ధర ఆలయానికి రూ. 1 లక్ష 50వేల 823 ఆదాయంగా సమకూరుంది. దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ సాయిరామ దేవాలయంలో కొబ్బరికాయలు పూజ సామాను అమ్ముకునే హక్కు, పూలు పూలదండలకు అమ్ముకునే హక్కు, కొబ్బరి ముక్కలు చేసుకునే హక్కు, దేవాలయాలు గల నాలుగు షెటర్స్ కు సంబంధించిన వేలంపాట నిర్వహించుటకు నోటిఫికేషన్ ఇవ్వగా టెండర్ దారులు ఎవరూ రానందున ఇట్టి నాలుగు టెండర్ లను రద్దు చేయనైనది. మధ్యాహ్నాము రెండు గంటల బాబా గారి 107వ పుణ్య తిథి కి దేవాలయమునకు అవసరమగు వివిధ సామానుల లోయస్ట్ కొటేషన్ టెండర్ పాటలు నిర్వహించగా పుణ్యతిథి రోజుకు దేవాలయంనకు అవసరమగు టెంట్లు వంటపాత్రలు సప్లై చేయటకు గాను మారుతి టెంట్ హౌస్ రూ. 60వేల లోయస్ట్ కొటేషన్ ఇచ్చి హక్కు పొందగా, రంగులు సున్నాలు వేయుటకు గాను రూ. 35 వేల క్యాతప్రసాద్ పెయింట్స్ అండ్ కలర్స్ తక్కువ కొటేషన్, దేవాలయంలోనికి అవసరమగు జనరేటర్ లైటింగ్ సౌండ్ సిస్టం సప్లై చేయుటకు గాను మల్లికార్జున లైట్హౌస్ తక్కువ కొటేషన్ చేసి వారు ఇట్టి హక్కును పొందియున్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి కాంతా రెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు, సాయి భక్తులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికులకు సొంతింటి అమలుపై సిఐటియు ఓటింగ్

**అభిప్రాయాల సేకరణకు గనులు, డిపార్ట్‌మెంట్‌లపై బ్యాలెట్‌లో ఓటింగ్ సేకరణ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎస్‌సిఇయు) ఆధ్వర్యంలో బ్యాలెట్ ఉద్యమం గురువారం చేపట్టారు. సింగరేణి కార్మికులకు సొంత ఇల్లుకావాలా... క్వార్టర్ కావాలా అనే అంశంపై బ్యాలెట్‌లో ఓటింగ్ ద్వారా కార్మికుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. ఆర్జీ 1 ఏరియాలోని జీఎం ఆఫీస్, ఎస్అండ్‌పిసి, జిడికె 1, 2, 2ఎ, ఓసిపి 5, ఏరియా వర్క్‌షాప్, ఎక్స్‌ప్లోరేషన్, సివిల్ డిపార్ట్‌మెంట్‌లలో నిర్వహించిన ఈకార్యక్రమంలో కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని అభిప్రాయాలను తెలియజేశారని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్, ఎస్‌సిఇయు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ సింగరేణి యజమాన్య కుట్రలను ఛేధించి యూనియన్లకు అతీతంగా క్వార్టర్ వద్దు... సొంతిల్లు ముద్దు అనే విధంగా పెద్ద సంఖ్యలో ఓటింగ్‌లో




పాల్గొంటున్న కార్మికులందరికీ అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. సింగరేణి వ్యాప్తంగా దాదాపుగా 13 వందల ఎకరాల ఖాళీ స్థలం ఉందని, అంతేకాకుండా కార్మికుల సంఖ్య కంటే క్వార్టర్ల సంఖ్య పెద్ద మొత్తంలో ఉండడం వల్ల కొన్ని క్వార్టర్లు అన్యాక్రాంతం అవుతున్నాయని, కొన్ని క్వార్టర్లు శిథిలావస్థలో ఉన్నాయని, 60 శాతంకాలం చెల్లిన క్వార్టర్లను కూల్చివేసి ఆస్థలాన్ని కార్మికులకే పట్టా చేస్తే సొంతిల్లు సాధ్యమవుతుందని ఎన్నిసార్లు మొత్తుకున్నా ప్రభుత్వాలు, యాజమాన్యం పెడ చెవిన పెడుతుందని, ఇప్పటికైనా తోటి కార్మిక సంఘాలు కార్మికుల అభిప్రాయాన్ని గౌరవించి ప్రభుత్వం, యాజమాన్యంపై పోరాటానికి కలిసి రావాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, ఉపాధ్యక్షులు నామని బిక్షపతి, ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమోళి, మెండె శ్రీనివాస్, మేదరి సారయ్య, తోట నరహరి రావు, ఆసరి మహేష్, ఎస్కె గౌస్, అనబోయిన శంకరన్న, దాసరి సురేష్, ఈ.సాగర్, వంగల శివరాం రెడ్డి, ఈద వెంకటేశ్వర్లు, నంది నారాయణ, పెద్దపల్లి శశి కిరణ్, శ్రావణ్, సమ్మయ్య, భీమానాయక్, శ్రీనివాస్, బాదేరవి, సంతోష్, బొడ్డు రవి తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## టిబిజికెఎస్ రామగుండం రీజనల్ ల్యాబ్ ఫిట్ సెక్రటరీగా మల్లేష్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



టిబిజికెఎస్ రామగుండం రీజనల్ ల్యాబ్ ఫిట్ సెక్రటరీగా కోల్ ల్యాబ్ టెక్నిషయన్‌గా పనిచేస్తున్న కొయ్యడ మల్లేష్ నియమితులయ్యారు. గురువారం టిబిజికెఎస్ ఆర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ వడ్డెపల్లి శంకర్ కొయ్యడ మల్లేష్‌ను నియమిస్తూ ఉత్తర్వులను అందజేశారు. కార్మికులకు కారుణ్య నియామకాలు, అనేక హక్కులు సాధించి, సమస్యల పరిష్కరించిన టిబిజికెఎస్ బలోపేతం కోసం మల్లేష్ ముందుండి కృషి చేయాలని వడ్డెపల్లి శంకర్ సూచించారు. తనను నియమించినందుకు ఈ సందర్భంగా కొయ్యడ మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు. టిబిజికెఎస్ యూనియన్‌ను మరింత బలోపేతం చేసేందుకు తన సాయశక్తుల కృషి చేస్తానన్నారు.

## పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షునిగా గుడ్ల శ్రీనివాస్

**ప్రధాన కార్యదర్శిగా గోపాల్, కోశాధికారిగా ఆరెల్లి మల్లేష్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షునిగా గుడ్ల శ్రీనివాస్(సాక్షి స్టాఫ్ రిపోర్టర్) ఎన్నికయ్యారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ ఎన్నికల నామినేషన్లు, ఉపసంహరణ గురువారం స్థానిక రిక్రియేషన్ క్లబ్‌లో జరిగాయి. ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షుని బాధ్యత కోసం రెండు నామినేషన్లు దాఖలు కాగా, ఒకరు పోటీ నుండి విరమించుకున్నారు. దీంతో గుడ్ల శ్రీనివాస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ప్రధానకార్యదర్శిగా కొల్లూరి గోపాల్(టివి5), ఉపాధ్యక్షులుగా బెజ్జంకి నరేష్ (ప్రజాదర్బార్), తిర్రి తిరుపతిగౌడ్ (రాజ్ న్యూస్), కోశాధికారిగా ఆరెల్లి మల్లేష్ (వార్త స్టాఫ్ రిపోర్టర్), ఆర్గనైజింగ్ సెక్రెటరీగా జంగిలి రాజు యాదవ్(హెచ్ఎం టివి), సహాయ కార్యదర్శులుగా ఆర్కుటి మల్లేష్ యాదవ్ (నమస్తేతెలంగాణ), కత్తెర్ల తిరుపతి యాదవ్ (టిన్యూస్), అనకట్ల ప్రసాద్ (360న్యూస్) ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మర్రి సతీష్‌రెడ్డి (సాక్షి), తిర్రి శంకర్(99న్యూస్), సంకె రాజు(మహా టివి), నాగిశెట్టి శ్రీనివాస్, కొయ్యడ తిరుపతి (నమస్తేతెలంగాణ)సాబీర్ పాషా (మనం), తిర్రి సుధాకర్ గౌడ్ (సిటి కేబుల్), మాచర్ల వంశీక్రిష్ణ(ఐ న్యూస్), నగునూరి శ్రీనివాస్ (మన తెలంగాణ), తూర్పాటి శ్రీనివాస్ (నమస్తే తెలంగాణ) ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఎర్రోజు వేణుగోపాల్, సహాయ అధికారులుగా బందెల రాజశేఖర్, తంగళ్ళపల్లి మధుసూధన్ వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి, పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్ల కోసం పాటు పడతానని స్పష్టం చేశారు.



## అటవీ అమరవీరులకు జోహార్లు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



అటవీ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ నివాళులు అర్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అటవీ అమరవీరుల సంస్కరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బంది జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అటవి శాఖ సిబ్బంది చేపట్టిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి కీలక సమావేశం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణి కార్మికుల సమస్యలపై ఐఎన్‌టియుసి కీలక సమావేశం గురువారం హైదరాబాద్‌లో జరిగింది. యూనియన్ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో యూనియన్ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించడంతో పాటు, కార్మికుల పట్ల యాజమాన్యం అవలంబిస్తున్న మొండి వైఖరిని ఎదుర్కొనే విధానాలపై ఐఎన్‌టియుసి నిర్ణయాలు తీసుకుంది. సింగరేణి కార్మికుల లాభాల వాటా, కాంట్రాక్టు కార్మికుల బోనస్, పెర్క్స్‌పై ఐటీ మాఫీ వంటి అంశాలను సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లేలా నిర్ణయించారు. అదేవిధంగా పెండిరగ్‌లో ఉన్న మెడికల్ బోర్డు, మారుపేర్ల మార్పు, డిస్మిస్ కార్మికుల సమస్యలు, విజిలెన్స్ సమస్యలు, క్యాడర్ స్కీమ్ అమలు వంటి అంశాలను రాబోయే జెసిసిసి సమావేశంలో చర్చించాల్సిన ముఖ్య అంశాలుగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు ఎస్.నరసింహా రెడ్డి, పి.ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, సి.త్యాగరాజన్, జెట్టి శంకర్ రావు. వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, రీజనల్ జనరల్ సెక్రటరీలు, ఏరియా వైస్ ప్రెసిడెంట్‌లు, ఐఎన్‌టియుసి మహిళా అధ్యక్షురాలు శేషరత్నం, యువజన అధ్యక్షుడు రాజు, కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు తదితరులున్నారు.

## ఆత్మీయ సన్మానం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖని మార్కండేయకాలనీలోని రెయిన్ బో స్కూల్‌లో బెస్ట్ టీచర్ అవార్డు గ్రహిత పిఎస్.అమరేందర్‌కు నియర్ అండ్ డియర్ ఫ్రెండ్లీ ఆర్గనైజేషన్ సభ్యులు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎస్.అమరేందర్‌కు శాలువా కప్పి సన్మానించారు. విద్యా రంగంలో 30 సంవత్సరాలుగా పిఎస్.అమరేందర్ అందిస్తున్న సేవలను కొనియాడారు. సీనియర్ కళాకారులు దామెర శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మల్లవొజ్జుల వంశీ, దయానంద్ గాంధీ, నాయకులు తానిపర్తి గోపాల్ రావు, కార్మిక నాయకులు సిహెచ్ ఉపేందర్, మ్యాజిక్ రాజా, చంద్రపాల్, శంకర్, విజయ్, మ్యాజిక్ హరి, నాగభూషణ్, గుమ్మడి పెద్దలు తదితరులున్నారు. అదేవిధంగా జబర్దస్త్ ఫేమ్, యూట్యూబ్ స్టార్ వర్షిణి పాల్గొని పిఎస్ అమరేందర్ సన్మానించి తన గురుభక్తిని చాటుకున్నారు.

## లైట్ టవర్ ఏర్పాటు చేయించాలని వినతి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా కూడలి వద్ద గల కాన్షిరాం విగ్రహం వద్ద లైట్ టవర్‌ను ఏర్పాటు చేయించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్నీ, జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవిలు గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. అదేవిధంగా సర్వే నెంబర్ 1072లో జాంబవ చక్రవర్తి నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. వీటికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## వెదురు గట్టలో మెగా హెల్త్ క్యాంప్



చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో "మెగా హెల్త్ క్యాంపు" నిర్వహించారు ఈ సందర్భంగా ఎక్రే 2 డిఈకో ఈ సి జి. తదితర పరీక్షలను నిర్వహించారు. కాలానుగుణంగా వచ్చే విషజ్వరాలు , వ్యాధులు పెరుగుతున్న కారణంగా ప్రతీ ఒక్కరు పరిసరాలను పరిశుబ్రంగా ఉంచు కోవాలని సూచించారు, నీరు నిలువ ఉండకుండా చూసు కోవాలన్నారు జ్వరం , జలుబు ఇతర ఆరోగ్య సమస్యలు ఎవైనా వస్తే వెంటనేచొప్పదండి లో నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. గర్భిణి స్త్రీలకు సాధారణ ప్రసవాలు కూడా జరుగుతున్నాయి తెలిపారు. గత తొమ్మిడి నేలల్లో 27 సాధారణ ప్రసవాలు విజయవంతంగా పూర్తి చేసాము వైద్యులు డాక్టర్ కీర్తన తెలిపారు.. పదమూడు సంవత్సరములు పై బాడిన ప్రతి ఒక్క మహిళా "ఆరోగ్య మహిళా ప్రోగ్రాం" కు వచి ప్రతీ ఆరు నేలలకి ఒకసారి హెల్త్ స్క్రీనింగ్ చేస్కోవాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కీర్తన సి హెచ్ ఓ వెంకటస్వామి సూపర్వైజర్ శ్రీదేవి జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలో తెగుళ్లపై అవగాహన సదస్సు




చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో వరి పంటలో వచ్చే పాము పొడ తెగుళ్ల గురించి రైతులకు సుమిటోమో కంపెనీ ప్రతినిధులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు కంపెనీ ప్రతినిధి శంకర్ మాట్లాడుతూ వాతావరణం మార్పుల కారణంగా వరి పంటలలో పాము పొడ తెగులు ఉధృతంగా ఉందని దీనికి నివారణగా సుమిటమో కంపెనీ ఉత్పత్తి చేసిన ఎక్స్కెలియా మ్యాక్స్, మిషి మందులను పిచికారి రూపంలో వాడి రైతులు అధిక దిగుబడులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అమరేందర్ రెడ్డి, సుమన్ భూపాలపట్నం గ్రామ రైతులతో పాటు పెద్దపెల్లి జిల్లా జూలపల్లి మండలంలోని నాగులపల్లె పెద్దాపూర్ చీమల పేట గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బైకులు ఢీ కొట్టుకొని ఇరువురికి గాయాలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:





కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి సమీపంలో ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొని ఇరువురికి గాయాలైన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్కు చెందిన హోంగార్డు రాజయ్య తన బైక్ పై విధుల నిమిత్తం పెద్ద పెల్లికి వెళ్లి తిరుగు ప్రయాణంలో పెగడపల్లి సమీపంలో గ్రామానికి చెందిన సదయ్య బైక్ పై పగడపల్లికి వెళ్తూ ఉండగా ఎదురెదురుగా ఢీకొన్నారు ఈ ప్రమాదంలో హోంగార్డు రాజయ్యకు తీవ్ర గాయాలు కాగా మరో వ్యక్తి సహాయకు నికి కూడా గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు సమాచారం తెలుసుకున్న కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ సంఘటన స్థలానికి వెళ్లి బాధితులిద్దరిని చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు

## సంకటహర చతుర్థి పూజలు



చొప్పదండి ప్రభాతవార్త:

కరీంనగర్ నగరంలోని పొన్నం రాజేష్ శ్వేత దంపతుల ఆధ్వర్యంలో సంకటహర చతుర్థి పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు సంకటహర చతుర్థిని పురస్కరించుకొని 18 నెలలు నిర్విరముగా సంకల్పము తీసుకున్నటువంటి పొన్నం రాజేష్ శ్వేత ల నివాసంలో సంకష్ట పూజ భజన కార్యక్రమము పరమేశ్వరి గురుస్వామి ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించడం జరిగినది ఇందులో చొప్పదండి హనుమాన్ భజన మండలి భక్తులు చీకట్ల లచ్చయ్య నుప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా గురు స్వాములు ఆశీర్వచనాలను అందజేశారు.

## టెన్త్ విద్యార్థులకు మోడీ కానుకగా సైకిళ్ళ పంపిణీ

మల్యాల, ప్రభాతవార్త:



ప్రధాని మోడీ కానుకగా కేంద్ర సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ జన్మదిన సందర్భంగా ప్రవేశపెట్టిన కార్యక్రమంలో భాగంగా గురువారం మల్యాల మండల కేంద్రంలోని హైస్కూల్ లో చదివే టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు, కేంద్ర మంత్రి సంజయ్ పార్లమెంటు పరిధిలో 20000 మందికి సైకిల్ను అందజేయాలనే లక్ష ్యంతో మోడీ కానుకగా పదవ తరగతి చదివే విద్యార్థులకు ఉచితంగా సైకిల్ చుట్టారని బిజెపి నాయకులు పేర్కొన్నారు, కార్యక్రమంలో మండల విద్యాధికారి జయసింహారావు పంచాయతీ అధికారి ప్రవీణ్, గ్రామపంచాయతీ ఈవో శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుపమ, మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం, మాజీ ఎంపిటిసిలు రాచర్ల రమేష్ సంఘని రవి, బిజెపి నాయకులు బొ ట్ల ప్రసాద్,, గుండేటి గంగారం, కెల్లేటి రమేష్, మహిపాల్ రెడ్డి లత, కొండ బత్తిని విజయ్, కొను శ్రీనివాస్, పంబాల గంగాధర్, చక్రం గౌడ్, గౌతమ్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నార.

## ప్రజావాణి ఫిర్యాదులపై నిరక్ష్యం వహించిన అధికారులపై చర్యలు

### –జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



ప్రజావాణిలో తమ సమస్యలు పరిష్కరించాలని ఫిర్యాదు చేసిన దరఖాస్తులపై సంబంధిత అధికారులు నిరక్ష్యంగా వ్యవహరించరాదని, బాధితుల ఫిర్యాదులపై నిరక్ష్యం చేసినట్లు తెలిస్తే సంబంధిత అధికా రులపై చర్యలు తీసుకోవడం జరుగు తుందని పేర్కొన్నారు. .




## ఉత్తమ ఉపాధ్యాయునిగా బండిపల్లి మల్లికార్జున్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న బండి పల్లి మల్లికార్జున్ మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికయ్యారు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో కూడా ఉపాధ్యాయ అవార్డులను ప్రకటించడంతో తెలుగు విభాగం లో బండుపల్లి మల్లికార్జున్ విద్యార్థులకు అందించిన సేవలను గుర్తించి ఆయనను ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసి మండల విద్యాధికారి పి మోహన్ పలువురు ప్రధానోపాధ్యాయులు అవార్డును ప్రశంస పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత బండపల్లి మల్లికార్జున్ మాట్లాడుతూ ఈ అవార్డు మరింత బాధ్యతలు పెంచిందని అన్నారు శక్తి వంతెన లేకుండా విద్యార్థుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా రుక్మాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఆయనను ప్రత్యేకంగా అభినం దించారు.

## ఆర్నకొండ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హౌస్‌లు ఏర్పాటు

చొప్పదండి ప్రభాతవార్త:




మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో హౌసులు ఏర్పాటు చేశారు ఈ మేరకు ప్రభుత్వఆదేశాలతో విద్యార్థుల తోనాలుగు హౌసెస్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతూ వీటిముఖ్య ఉద్దేశ్యము విద్యార్థులలో జట్టు నాయకత్వ లక్షణాల, టీం స్పిరిట్ పెంపొందించడం జరుగునని తెలిపారు. ఈ నాలుగు గ్రూపుల పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలు పనులలో ప్రతి విద్యార్థిని భాగస్వామ్యం చేయడం వారి మధ్యలో పోటీ తత్వం పెంచడం తద్వారా వారిలో పని పట్ల గౌరవం తోటి వారిలో ఎలా కలిసి పనిచేయడం లాంటి లక్షణాలు విద్యార్థులలో అభివృద్ధి చెందుతాయని తెలిపారు. పాఠశాల హెడ్ బాయ్ గా డి రాజా హెడ్ గర్ల్ గా మేఘన అబ్దుల్ కలాం జట్టు కెప్టెన్ గా అభిషేక్, శకుంతలాదేవి కెప్టెన్ గా జి శ్రీజ,సివి రామన్ జట్టు కెప్టెన్ గా అభిషేక్, రవీంద్రనాథ్ ఠాగూర్ జట్టు కెప్టెన్గా టి.అరుణ్ టీం మెంటార్ టీచర్లుగా శ్రీ లక్ష్మణ్ కుమార్, రాజమోళి,శ్రీమతిహరిత ఉమా రాణి ఎన్నుకోబడడం జరిగినది. వీరంతా పాఠశాల అభివృద్ధికి విద్యాభివృద్ధికి పాటుపడతారని ఆకాంక్షిస్తున్నట్టు లక్ష్మణ్ కుమార్ తెలిపారు

# రైతులకు యూరియా సరఫరాలో ప్రభుత్వ నిరక్ష్యం

ప్రభాతవార్త కొనరావుపేట:



రైతులకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వ నిరక్ష ్యం వహిస్తుందని సిపిఎం జిల్లా నాయకులు ఎర్రవేల్లి నాగరాజు అన్నారుమండలం లోని సుద్దాల గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంలో ఉన్నటువంటి 270 యూరియా బస్తాలు వచ్చి వారం రోజులుగా నిల్వ ఉన్న అధికారులు సొసైటీ ప్రతినిధులు రైతులకు యూరియా అందించక సరఫరా చేయడంలో నిరక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ. రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం నిరక్ష్యం వీడటం లేదన్నారు. గోధంలోకి వచ్చిన యూరియా బస్తాలు పంపిణీ చేయకుండా నిరక్ష్యం వహిస్తున్నారని పూర్తి స్థాయి మండిపడ్డారు. రైతులకు వెంటనే సరఫరా చేయాలని, లేకుంటే సొసైటీ తాళాలు పగలగొట్టి నేరుగా రైతులకు సరఫరా చేస్తామని హెచ్చరించారు. వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు సరిపడ యూరియా దొరకగా దిగుబడి తగ్గే ప్రభావం ఉందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని, తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడి చేయడంలో పోరాటం చేయ డంలో నిరక్ష ్య వైఖరిని ఖండిస్తున్నామన్నారు. వెంటనే రైతులకు సరపడు యూరి యా అందించాలి. లేనియెడల గ్రామస్థాయి నుండి రాష్ట్రవ్యాప్తంగా రైతులను ఏకం చేసి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాసం సురేష్, రైతులు అనుముల లచ్చయ్య, విరయ్య, భద్రయ్య, రాములు, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## వేములవాడలో ప్రధాని జన్మదిన వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 17న జరగనున్న ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర పార్టీ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం సేవా పక్షం కార్యక్రమాలను 15 రోజుల పాటు ఘనంగా నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ, మోదీ పుట్టినరోజు వేడుకలను ప్రతి బూత్ స్థాయిలో విజయవంతంగా నిర్వహించాలన్నారు. రక్తదాన శిబిరాలు, చిత్రలేఖన పోటీలు, 2కే రన్, ప్రతి ఒక్కరు తమ అమ్మ పేరుతో మొక్కలు నాటడం వంటి సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎర్రం మహేష్ మాట్లాడుతూ, నరేంద్ర మోదీ పాలన ప్రపంచ దేశాలకు దిక్సూచిగా నిలుస్తోందని, ఈ సందర్భంగా వేములవాడలో జరిగే వేడుకలు విశేషంగా ఉండాలని కోరారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా వేములవాడలో మోదీ 75వ జన్మదిన వేడుకలను ప్రత్యేకంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ కమిటీ నాయకులు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- కుల సంఘాలకు మంజూరు పత్రాల అందజేత
- కమ్యూనిటీ నిర్మాణాలకు భూమి పూజ

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలో 15వ వార్డు లాల నగర్, బాలానగర్, తిప్పాపూర్‌లో పలు కుల సంఘ భవనాల నిర్మాణానికి స్పెషల్ డెవలప్‌మెంట ఫండ్స్ నుంచి మంజూరైన ప్రొసిడింగ్ పత్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ అందజేశారు. అనంతరం బాలా నగర్‌లో నూతన ట్రాన్స్ ఫార్మర్స్ ప్రారంభించి, రెడ్డి కమ్యూనిటీ హాల్‌తోపాటు పలు కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతినిత్యం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు. కొందరు కాళేశ్వరం లేకుంటే నీళ్లు లేవని ఫ్లెక్సీలు కడుతున్నారని, కానీ వాళ్లు పెట్టాల్సింది ఎల్లంపల్లి ప్రాజెక్ట లేకుంటే నీళ్లు లేవని ఫ్లెక్సీలు పెట్టాలన్నారు. వేములవాడ పట్టణంలో కుల సంఘాలకు ఇప్పటి వరకు నిధులు ఎవరూ ఇవ్వలేదని, ఎన్నిక ముందు మాట ఇచ్చినట్లు పట్టణంలో 43 కుల సంఘ భవనాలకు 2.58కోట్ల నిధులు ఇవ్వడం జరిగిందని అన్నారు. కుల సంఘాలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయడం ద్వారా ప్రజలకు అనేక రకాలుగా ఉపయోగం ఉంటుందన్నారు.

## ప్రభుత్వ విప్‌ను కలిసిన బ్యాంకు మేనేజర్

చందుర్తి సెప్టెంబర్ 11 ప్రభాత వార్త:



చందుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన గుడిసె విజయ్ గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందాలన్నారు.

## తీర్పుతో నిరుద్యోగులకు తీరని నష్టం

- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త.



గ్రూప్ 1 ఫలితాలను రద్దు చేస్తూ ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పు వేల మంది నిరుద్యోగులకు తీరని నష్టం కలిగించిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాత్రనక, పగలనక కష్టపడి చదివి మంచి ఉద్యోగం సాధించాలనే నిరుద్యోగుల తపన నీరు గారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బేషరతుగా హైకోర్టు ఆదేశాలను పాటించి, గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహిం చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పెద్ద లాయర్లతో సుప్రీం కోర్టుకు వెళ్తే విద్యార్థులు గొంతు కోసినోళ్లు అవుతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పును ఒప్పుకొని పరీక్షను రద్దు చేయాలని, గ్రూప్ 1 పోస్టుల్లో ఇంత అవినీతి జరిగిందంటే దాని వెనుక ఎవరున్నారో పూర్తి స్థాయిలో విచారణ జరిపి బయట పెట్టాలని అన్నారు.

## సీఎంఆర్ ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ 25వ వార్డు,తిప్పన్న పెట్ కి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 50వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ఈ కార్యక్రమంలో నాయకులు ఆరుముల్ల పవన్, జుంబర్తి శంకర్, జుంబర్తి రాజకుమార్ కూతురు రాజేష్ అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గర్జనను విజయవంతం చేయాలి

ప్రభాతవార్త కొనరావుపేట:



బీసీ గర్జనను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ పాషా అన్నారు గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న కామరెడ్డి జిల్లాలో జరిగే బీసీ గర్జన సభకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ కేంద్రం వెంటనే అమలు చేయాలని రాష్ట్రంలో బీసీలు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడానికి ఈ బహిరంగ సభ అని దీనికి మహిళలు యువకులు నాయకులు తరలి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్. మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు యూత్ అధ్యక్షులు పొలు నాయకులు రాస రవీందర్ రెడ్డి నందు గౌడ్ మానకసత్యం. మనోజ్ కాశీరాం నాలుక సత్యం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

## నర్సింగాపూర్‌లో బెల్ట్ షాపులో ఘర్షణ

-సీసాతో దాడికి యత్నం

చందుర్తి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి బెల్ట్ షాపులో ఘర్షణ చోటుచేసుకుంది, పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని ఓ వ్యక్తి బీర్ సీసాను పగలగొట్టి దాడికి యత్నించగా బాధితుడు చందుర్తి పోలీస్ స్టేషన్ లో గురువారం ఫిర్యాదు చేశాడు, నర్సింగాపూర్ గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహించడంతో ప్రతిరోజు ఘర్షణలు జరుగుతున్నాయి, పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నప్పటికీ బెల్ట్ షాపులు అదుపులోకి రావడం లేదు, దాడికి యత్నించిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఇరువర్గాలను పిలిపించి సమస్యను సర్దుమనిపించారు, బెల్ట్‌షాపులో గొడవకు దిగిన వ్యక్తి గతంలో దాడికి పాల్పడిన సంఘటనలు ఉన్నాయి, ఇప్పటికైనా ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో పోలీసులు విచారణ చేపట్టి దాడికి యత్నించిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

**రాష్ట్ర ఐటి శాఖ మంత్రికి జార్జిరెడ్డి పిడిఎస్‌యూ నేతల వినతి**

**ముత్తారం, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని జార్జిరెడ్డి పిడిఎస్‌యూ నాయకులు రత్న రమేష్, రత్న నరేష్‌లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు జార్జిరెడ్డి పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందరికీ విద్యా అందించాలని ఉద్దేశంతో గత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ పథకం వలన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత కొలువులు సాధించారని తెలిపారు. కానీ గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో తీవ్ర జాప్యం జరగడం వలన ఎంతో మంది విద్యార్థులు విద్యకు



దూరమయ్యే పరిస్థితి ఉందని తెలిపారు.దాదాపుగా 8వేల కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు ఉండడం వలన ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిరదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు సంబంధించిన ఫీజు బకాయిలను విడుదల చేయడంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసు కొచ్చి చొరవ తీసుకొని విడుదల చేయడానికి కృషి చేయాలని మంత్రికి ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

---

# పోలీసులు మారకపోతే మంథని నుంచే ఉద్యమం

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని, ప్రభాతవార్త:**

రాజకీయ పార్టీలను ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించే హక్కు ఉందని హైకోర్టు తీర్పు ఇచ్చిన క్రమంలో మంథని నియోజకవర్గంలో పోలీసులు మారక పోతే మంథని నుంచే ఉద్యమం మొదలు అవుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో పోలీసుల అరాచకాలు పెరిగిపోతున్నాయని,అధికార పార్టీకి వత్తాసు పలికే పోలీసులను ఇప్పటికే అనేకమార్లు అప్రమత్తం చేశామని ఆయన గుర్తు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా 420హామీలకు యూత్,మహిళా రైతు డిక్లరేషన్‌ల గురించి ఆలోచన చేయడం లేదన్నారు. వృద్ధులు వికలాంగుల పింఛన్ పెంపు కోసం ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. అయితే సోషల్ మీడియా విషయంలో పోలీసులు, ప్రభుత్వం అత్యుత్సాహం చూపిస్తోందని, ఇప్పటికే అనేక మందిపై కేసులు నమోదు చేశారన్నారు. ఇలాంటిదే నేపాల్‌లో సోషల్



మీడియాలో పోస్టులు పెడితే అది జీర్ణించుకోలేని ప్రభుత్వం ఆంక్షలు పెట్టిందని, కానీ ప్రస్తుతం అక్కడ ఎలాంటి పరిస్థితులను ప్రభుత్వం ఎదుర్కొంటుందో మనం చూస్తూనే ఉన్నామని అన్నారు. అలాంటి పరిస్థితి మంథనిలో పునరావృతకాకుండా పోలీసులు కళ్లు తెరువాలన్నారు.ఈ విషయంలో హైకోర్టు ఆ కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చిందని, తొమ్మిది రాష్ట్రాల్లో కేసులను పరిశీలిస్తే కేసులన్నీ కానిస్టేబుళ్లు ఎఫ్ఐఆర్ చేస్తున్నారని తేలిందని ఇది అవమానకరమని హైకోర్టు వెల్లడించిందన్నారు.అంతేకాకుండా ఎవరిమీదనైతే ఆరోపణలు చేస్తరో ఆ వ్యక్తి స్వయంగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పిందన్నారు.హైకోర్టు తీర్పు వెలువరించిన క్రమంలో మంథని పోలీసుల్లో మార్పు రావాలన్నారు.ఈ సమావేశం లో టిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, శంకర్ గౌడ్, పుప్పాల తిరుపతి తో పాటు పలువురు పాల్గొన్నారు.

---

# విద్యుత్ షాక్ తో మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం

**రూ 5 లక్షల చెక్కు అందించిన మంత్రి శ్రీధర్‌బాబు**

**మంథని రూరల్, ప్రభాతవార్త:**

రచ్చపల్లి గ్రామానికి చెందిన శనిగారపు కుమార్ స్వామి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించగా అతని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ 5లక్షలు నష్టపరిహారాన్ని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు బాధిత కుటుంబానికి అందించారు. గురువారం మంథని పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ చెక్కును అందించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో బాధిత కుటుంబాన్ని నిర్లక్ష్యం చేసి వారికి ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదు.అట్టి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యుత్ అధికారులను పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ వారు నష్టపరిహారంగా ఐదు లక్షల రూపాయ



ల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాచే శేషిభూషణ్,విద్యుత్ సలహా మండలి సభ్యులు,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు , రాంపెల్లి నాగరాజు,సల్పల మల్లేష్, దాసరి ప్రసాద్, కొల్లూరి అశోక్, బొడ్డుపల్లి ఓదెలు,శంకర్, వంకుదోత్ రాజు, శెనిగరపు తిరుపతి, ప్రవీణ్, సుమన్ పాల్గొన్నారు.

---

# ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు సన్మానం

**ముత్తారం, ప్రభాతవార్త:**

రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ,విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో టి ఫైబర్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి గురువారం వచ్చిన సందర్భంగా మంత్రిని అడవీ శ్రీరాంపూర్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయకమిటీ,విశ్వబ్రాహ్మణుల గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకోజు రమేష్ చారి, మారుపాక మధూకర్,కరుణాకర్,ఆకోజు అశోకచారి, మారుపాక సతీష్, ఉపాధ్యక్షులు పాంచాల చక్రపాణి తదితరులున్నారు.



# స్వాతంత్ర సమరయోధుడు రాంపల్లి కిష్టయ్య జీవితం అందరికీ ఆదర్శం

**ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని,ప్రభాతవార్త:**

స్వాతంత్ర సమరయోధుడు రాంపల్లి కృష్ణయ్య జీవితం అందరికీ ఆదర్శం అని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మంథని పట్టణంలోని ఫ్రెండ్స్ క్లబ్ లో విద్యార్థి యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాంపల్లి కిష్టయ్య సంస్మరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మనమందరం సంతోషంగా ఆనందంగా జీవిస్తున్నామంటే ఆనాడు స్వాతంత్రోద్యమంలో పోరాటం చేసిన ప్రతి ఒక్కరు త్యాగదనులు అన్నారు. వారి కృషి త్యాగం తో నేడు మనం స్వేచ్ఛ వాయువులను పిలుస్తున్నామన్నారు. రాంపల్లి కిష్టయ్య స్వాతంత్ర ఉద్యమం తో పాటు తర్వాత జరిగిన రజాకర్ల ఉద్యమంలో సైతం పాల్గొన్నారు. మంథని ప్రాంతంలో అనేకమంది రజాకర్ల ఉద్యమంతో పాటు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వాళ్లు ఉన్నారని అలాంటి వారిని మనం నిత్యం స్మరించుకుంటూ ఉండాలి అన్నారు. రాంపల్లి కృష్ణయ్య చూపిన పోరాట పటిమను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి అర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువత అధ్యక్షుడు కొండెల మారుతి, విద్యుత్తు సలహా మండలి సభ్యులు శశి భూషణ్ కాచే, పనకంటి చంద్రశేఖర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

←

# మంథని వార్త



## ఉత్తమ ఉపాధ్యాయుని సన్మానించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు

**మంథని , ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న స్థానిక బాలికల పాఠశాల ఉపాధ్యాయులు భరత్‌రెడ్డి ని రాష్ట్ర శ్రీధర్‌బాబు గురువారం సన్మానించారు. బాలికల పాఠశాల జరిగిన కార్యక్రమంలో హాజరైన మంత్రి శ్రీధర్‌బాబు కుటుంబ ఉపాధ్యాయుని ఎంపిక అవార్డు అందుకున్న భరత్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించి శాలువకప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని మిగతా ఉపాధ్యాయులు అంతా ముందుకు సాగాలని అదేవిధంగా విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా విద్యాధికారి మాధవి, మండల విద్యాధికారి దాసరి లక్ష్మి, సినిమా ప్రొడ్యూసర్ మంచు లక్ష్మి, రాష్ట్ర ప్రాసెసింగ్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, విద్యుత్ సలహా మండలి సభ్యుడు శశి భూషణ్ కాచే ,పాఠశాల హెచ్ఎం, పాఠశాల పిడి కొమురోజు శ్రీనివాస్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల ఎస్ఎంహెచ్ హాస్టల్ కు ప్రత్యేక వార్డెన్ నియమించాలి

**ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్**

**మంథని రూరల్ ,ప్రభాతవార్త:**



ఎస్సీ బాలికల ఎస్ఎం హెచ్ హాస్టల్ కు రెగ్యులర్ వార్డను నియమించాలని పెద్దపల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు కోరారు.గురువారం మున్సిపల్ పరిధిలోనీ ఎస్సీ బాలికల ఎస్ఎంహెచ్ హాస్టల్ ను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ మాట్లాడుతూ హాస్టల్ కు విద్యార్థులను చేర్పించకుండా గేటుకు తాళాలు వేసి ఉన్నటువంటి పరిస్థితిఉందని అన్నారు.గతంలో పనిచేసిన వార్డెన్ విద్యార్థులను చేర్పించకుండా హాస్టల్లో మూసివేసే పరిస్థితికి తీసుకువచ్చిందని అన్నారు. ఆగస్టు 31 వ తారీఖున గతంలో పనిచేసిన వార్డెన్ రిటైర్మెంట్ కావడంతో ఇంకో హాస్టల్ వార్డెన్ కు అదనపు బాధ్యతలు ఇవ్వడం జరిగింది అదనపు బాధ్యతలు తీసుకున్నటువంటి వార్డెన్ కనీసం హాస్టల్ ను సందర్శించిన దాఖలాలు లేవని అన్నారు.ఏదైతే విద్యార్థులు ఉన్నటువంటి కాలేజీల ను సంప్రదించకుండా కేవలం నా అదనపు బాధ్యతలు అనే ధోరణి వార్డెన్ లో స్పష్టంగా కనబడతాఉన్నదన్నారు.ప్రస్తుతం అదనపు బాధ్యతలు తీసుకున్నటువంటి వార్డెన్ కూడా ఈ హాస్టల్ మూసివేసే దిశగా ఉన్నట్టు కనబడతు ఉన్నది.హాస్టల్‌కు ప్రత్యేక వార్డును నియమించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ కి కూడా విన్నవించుకోవడం జరిగింది.అయినప్పటికీ కూడా సంబంధిత అధికారులలో చలనం లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. ఏఎస్ డబ్ల్యు పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఈ హాస్టల్ మూసివేయాలని ఆలోచన కనబడతాఉన్నది వెంటనే ఎస్సీ(ఎస్ఎంహెచ్)బాలికల హాస్టల్కు ప్రత్యేక వార్డెన్ నియమించి విద్యార్థుల ను చేర్చి హాస్టల్ను కాపాడాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సత్తా చాటాలని మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలం లోని గోవిందుపల్లిలో బి ఆర్ ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జలందర్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ జెండా ఎగురవెయ్యాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో చెందోలి ఫాక్స్ చైర్మన్ గందే వెంకట మాధవరావు, మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, సర్పంచ్ ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు నేరెళ్ల గంగారెడ్డి, మాజీ ఏ ఎం సి చైర్మన్ కంపెల్లి హన్మాండ్లు, ఫాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు ఓరుగంటి అశోక్ రావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బలబక్తుల కిషన్, యూత్ అధ్యక్షుడు చెవుల రవీందర్, ఏ ఎం సి మాజీ వైస్ చైర్మన్ కనుకూట్ల లింగారెడ్డి, బోయపోతు గంగాధర్, బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షుడు అవారి చందు, కనుకట్ల లింగారెడ్డి, మాజీ సర్పంచ్ లు అలిశెట్టి రవి, నల్ల శ్యామ్, కందుకూరి సత్తన్న, ఎరవేని రమేష్, నగేష్, ముస్కు మల్లారెడ్డి, గుడ్ల రాజేశం, సిద్దెంకీ మల్లారెడ్డి, కొత్తూరి రవి, గోవిందుల జలపతి, తుర్పటి రవి, మాజీ ఎంపిటిసి ఇప్ప మల్లేష్, అన్నెడ జీవన్ రెడ్డి, కోట మహేష్, బండి విజయ్, ఎడమల మల్లారెడ్డి, కొక్కుల భూమన్న, కూన రాజేందర్, కచ్చు కొమురయ్య, రత్నం, బుర్ర తిరుపతి, బొడ్డు గోపాల్ రావు, కడమండ వేంకటి, నవ్వ అంజన్న, ఒడ్నాల అంజన్న, ఒడ్నాల శ్రీనివాస్, కోమల్ల జలంధర్, కళకోట సత్యం, కొమల్ల జలంధర్, తమ్మల మహేందర్, వీర స్వామి, కాలువ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో నిరక్ష్యం





- -ప్రజావాణి కి అనేక ఫిర్యాదులు...పరిష్కారం మాత్రం శూన్యం
- -మార్చి నుండి నేటి వరకు 1008 ఫిర్యాదులు
- -పరిష్కారమైన ఫిర్యాదులు 430 మాత్రమే
- - పెండింగ్ లో 578 ఫిర్యాదులు
- -ఎక్కువ శాతం పెండింగ్ రెవెన్యూ శాఖలోనే
- -నెలల తరబడి పెండింగ్ లోనే అనేక ఫిర్యాదులు
- -కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న ఫిర్యాదుదారులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రభుత్వం సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి నీ ఏర్పాటు చేయగా అనేకమంది తమ సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో ఫిర్యాదు లు చేసినప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం వారి సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఫిర్యాదుదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ మళ్లీ మళ్లీ ప్రజావాణిలో ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ సమస్య మాత్రం పరిష్కారం కాకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ ఇబ్బందులు పడుతున్నారుజగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి. కాగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తుంటారు. ఈ ప్రజావాణిని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో లేదా జిల్లా పర్యటనలకు వెళితే అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా కోరుట్ల మెట్పల్లి జగిత్యాల ఆర్డిఓ లతో పాటు జిల్లాలోని ప్రతి శాఖకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొంటారు. కాగా ఈ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని అనేకమంది బాధితులు తమ తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులకు ఫిర్యాదులు చేసుకుంటున్నారు. బాధితులు తమ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నప్పటికీ సంబంధించిన అధికారులు మాత్రం విచారణ చేపట్టకపోవడం నెలల తరబడి ఫిర్యాదులను పెండింగ్ లో ఉండడంతో మరోసారి ప్రజావాణిలో దరఖాస్తు పెట్టడం సమస్య పరిష్కారం కోసం బాధితులు వేయికళ్లతో ఎదురుచూస్తూ సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతదా అని కార్యాలయాలు చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు దరఖాస్తుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మార్చి ఒకటి నుండి సెప్టెంబర్ వరకు ఆరు నెలల కాలంలో బాధితులు తమ సమస్యలపై ప్రజావాణిలో 1008 ఫిర్యాదు చేయగా ఇప్పటివరకు 430 ఫిర్యాదులు మాత్రమే పరిష్కారమయ్యాయి. అందులో 469 ఫిర్యాదులు పెండింగ్ లో ఉండగా, 109 ఫిర్యాదులు సంబంధిత శాఖకు విచారణ చేపట్టాలని పంపించగా సంబంధిత అధికారులు మాత్రం విచారణ చేపట్టకపోవడంతో ఆ ఫిర్యాదులు నెలల తరబడి పెండింగ్లోనే ఉంటున్నాయి. ఫిర్యాదు చేసిన బాధితులు మాత్రం అధికారులు ఎప్పుడు వచ్చి విచారణ చేపడతారు మా సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతుందోనని వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. సంబంధిత అధికారులు వృత్తిలో భాగమైన ఈ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను నిరక్ష్యంగా వ్యవహరిస్తూ విచారణలు చేపట్టకపోవడంతో బాధితులు సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఎప్పుడు విచారణకు వస్తారని అధికారుల సంప్రదిస్తూ అధికారులు రేపు మాపు అనడంతో వారికోసం గ్రామాలలో ఎదురుచూస్తూ అప్పటికి సంబంధిత అధికారులు విచారణలకు రాకపోవడంతో బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల గ్రామాలకు విచారణకు వస్తారని వ్యవసాయ పనులకు వెళ్లకుండా ఇతరులు వారు చేసే పనులకు వెళ్లకుండా వేచి చూస్తూ అప్పటికి రాకపోవడంతో అటు పనులకు వెళ్లకుండా ఇటు సమయం వృధా అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ శాఖలో 364 ఫిర్యాదులు ప్రజావాణిలో రాగా 174 మాత్రమే పరిష్కారం మిగతా ఫిర్యాదులు పెండింగ్ లో నే ఉన్నాయి. ఫిర్యాదులు పెండింగ్లో ఎందుకు పెట్టారని విచారణకు ఎందుకు రావడం లేదఅని సమస్య ఎప్పుడు పరిష్కరిస్తారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులందరూ ప్రజావాణిలో పాల్గొంటున్నారు తప్ప వచ్చిన ఫిర్యాదులు మాత్రం పరిష్కరించడంలో ఎందుకు నిరక్ష ్యం చేస్తున్నారు తెలియడం లేదు. ఎన్నో ఆశలు పెట్టుకొని ప్రజావాణిలో తమ సమస్యలపై ఫిర్యాదు చేసి పరిష్కారం అవుతాయని ఎదురుచూస్తున్నామని నెలల తరబడి పరిష్కారం కాకపోవడం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని అధికారులు మాత్రం మీ సమస్య పరిష్కరిస్తామంటూ కాలం వెళ్లదీస్తున్నారు తప్ప సమస్యలను పరిష్కరించడం లేదని ఫిర్యాదుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ధర్మపురి వార్త

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎండపల్లి ప్రభాతవార్త:

మండలంలో 33 కేవీ ఫీడర్లలో నిర్వహణ దృష్ట్యా , పాతగూడూర్ కొత్తపేట సబ్ స్టేషన్ పరిధిలో, శుక్రవారం రోజున 11 కెవి ఫీడర్లకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరలో అంతరాయం ఏర్పడుతుందని, పాతగూడూర్ ,సూరారం రాజారాంపల్లె, కొత్తపేట, పడకల్, అంబారిపేట, ఆయా గ్రామాలకు, విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని, ఆయాగ్రామాల, విద్యుత్ వినియోగదారులు, సహకరించాలని, ఏఈ సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు ఈ నెల 13న ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 13న నెహ్రూ యువ కేంద్రం, మై భారత్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని టోర్నీ నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13న ప్రారంభమై 14న ముగుస్తుందని, ఇట్టి టోర్నమెంట్ లో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, షాట్. పుట్, బ్యాట్మెంటన్, చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 18 నుండి 30 ఏళ్ల లోపు వయసు ఉన్న మహిళలు, పురుషులు ఇట్టి టోర్నీలో పాల్గొనవచ్చని, ఆసక్తి ఉన్నవారు ముందుగా రిజిస్టర్ చేసుకోవాలని టోర్నీ నిర్వాహకులు వినోద్, చందు, వెంకీలు ప్రకటనలో పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ కోసంపేర్కొన్నారు. 7893936305, 9701923542 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# గొల్లపల్లిలో విశ్వకర్మ బ్రహ్మోత్సవాలు

### ఈనెల 13 నుండి 17 వ తేదీ వరకు నిర్వహణ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి పట్టణ గాయత్రిమాత విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ బ్రహ్మోత్స వాలు ఈ నెల 13 తేదీ నుండి 17 వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, కమిటి సభ్యులు తెలిపారు. 13 వ తేదీ న విశ్వకర్మ మూర్తి స్థాపన మహో త్స వం, 14వ తేదీ లక్ష్మీ నారాయణ స్వరూప మయబ్రహ్మ పూజ, లక్ష్మీ దేవి కుంకుమార్చన, 15వ తేదీ సరస్వతి పూజ, సాముహిక విశ్వకర్మ వ్రతము, అన్న ప్రసాద వితరణ, కుంకుమార్చన మంటప పూజలు, 16 వ తేదీ శిల్పి బ్రహ్మ పూజ, విశ్వకర్మ సూక్త హవనం ,17 వ తేదీ సంజ్ఞ సహిత ఆదిత్య స్వరూప విశ్వజ్ఞ బ్రహ్మ పూజ, విశ్వకర్మ పతాక ఆవిష్కరణ, విశ్వకర్మ మహా యజ్ఞం పూర్ణాహుతి తదితర కార్యక్రమాల అనంతరం స్వామి వారి శోభాయాత్ర తో ఉత్స వాలు ముగుస్తాయని గాయత్రి మాత విశ్వబ్రాహ్మణ సంఘం కమిటి సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి దర్శనం చేసుకోవాలన్నారు.

# జూదరుల అరెస్ట్

బుగ్గారం, ప్రభాతవార్త:



బుగ్గారం మండల కేంద్రం శివారు లో పేకాట ఆడుతున్న జూదారులను అరెస్ట్ చేసినట్టు ఎస్సై సతీష్ గురువారం తెలిపారు. గ్రామం శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి వెళ్లి జూదం ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అలాగే వారి నుండి రూ.5640 సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. చట్టపరంగా నిషేధిత ఆటలు ఆడిన లేదా ఆడేవారిని ప్రోత్సహిచిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# తెలంగాణను అభివృద్ధిలో నెంబర్‌వన్‌గా నిలుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

-రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాఖ సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

-ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన




**ముత్తారం, ప్రభాతవార్త:**

దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుపుతుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాఖ సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముత్తారం మండలంలోని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. దరియాపూర్, పోతారం గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న సబ్ స్టేషన్‌లకు శంకుస్థాపన చేశారు. నూతనంగా ఏర్పడిన జిల్లల్లపల్లి గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. తహశీల్దార్ కార్యాలయంతోపాటు ఇందిరమ్మ ఇంటి నమూనాను ప్రారంభించారు. అదేవిధంగా జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో టి ఫైబర్ ద్వారా ఏర్పాటు చేసిన ఎఐ ల్యాబ్‌ను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సిసి కెమరాల పని తీరును పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. పేదలకు ఉన్నత చదువులు అందించడమే లక్ష్యంగా, విద్యార్థులకు పాఠ్యాంశాలు అర్థమయ్యే రీతిలో బోధించడానికి ఎఐ ల్యాబ్ ప్రారంభించినట్లు తెలిపారు. ముత్తారం మండలంలోని అటవీ శ్రీరాంపూర్‌లో ఉన్నటువంటి అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి ఎఐపూర్ గ్రామంగా అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. మంథని నియోజక వర్గంలోనే మొట్టమొదటిసారిగా అడవీ శ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేసి టి ఫైబర్ ద్వారా విద్యార్థులకు బోధనా సౌకర్యం అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలన్నారు. తనను ఆరు మార్లు ఎమ్మెల్యేగా గెలిపించి, ఆశీర్వదించినందుకే తాను మంత్రిగా ఉండబట్టే మంథని నియోజక వర్గాన్ని ఇంతలా అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో మంథని నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ సురేష్, బ్లాక్ కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, నాయకులు లక్కం ప్రభాకర్, సంజీవ రెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.

# విద్యార్థులకు ఏ.ఐ. టూల్స్‌పై శిక్షణ ఇవ్వాలి

◆జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

◆వేములవాడ అర్బన్ లోని కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ



**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**

విద్యార్థులకు ప్రస్తుత ఆధునిక ఏఐ టూల్స్ పై శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం లో గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని వంటగది, స్టోర్ రూము, విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉంచిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతి రోజు అందిస్తున్న భోజన, స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాల చుట్టూ అపరిశుభ్రత, రహదారి, విద్యాలయం భవనానికి ప్రహరీ లేనట్లు గమనించారు. విద్యాలయం ఆవరణను శుభ్రంగా చేయాలని వేములవాడ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రోడ్డు, ప్రహరీ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలోని 7వ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు మ్యాథ్స్, సోషల్, సైన్స్ ఎకనామిక్స్ కంప్యూటర్స్ పాఠాలను బోధించారు. ఇంటర్ విద్యార్థులకు కంప్యూటర్స్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. విద్యార్థులను ఉదయం బ్రేక్ ఫాస్ట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు తరగతి గదికి వచ్చే ముందు పాఠాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని వచ్చి విద్యార్థులకు సరిగ్గా విద్యాబోధన చేయాలని ఆదేశించారు.

# రైతు కళ్లల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

-ఒక్క గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

-ఎద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

-వడగళ్ల వర్షానికి కొట్టుకుపోయిన ధాన్యానికి నష్ట పరిహారం చెక్కుల పంపిణీ



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

రైతు కళ్లల్లో ఆనందం నింపడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సాధారణ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మార్కెట్‌కి సంబంధించిన పలు అంశాలపై అధికారులు, కమిటీ సభ్యులతో కలిసి చర్చించారు. అనంతరం ఇటీవల కురిసిన వడగళ్ల వానకు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో పోసిన ధాన్యం వర్షానికి వరదలో కొట్టుకుపోయిన సందర్భంగా రైతుల ధాన్యానికి రైతులు చుంచు మల్లయ్యకి రూ.14,710, సారయ్యకు రూ.19,635, రాములుకు రూ.6,705 విలువజేసే నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లి మార్కెట్ పరిధిలోని రైతులకు యూరియా అందించే విషయంలో రైతులకు ఇబ్బందులు లేవు అని అన్నారు. వర్షకాలం యాసంగి పంటలో వడగళ్ళ వర్షం కురిసి వరి ధాన్యం కొట్టుకుపోవడంతో మార్కెట్‌ను సందర్శించి నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇందులో భాగంగా చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఈ విధంగా రైతులకు తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి సారి అందించడం జరిగిందని అన్నారు. రైతుల కోసం నిరంతరం పని చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ యూరియా కొరతలేదని కావాలనే కొంతమంది ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. నాకు రైతుబిడ్డగా, రైతు నాయకుడిగా పూర్తిస్థాయిలో వ్యవసాయంపై అవగాహన ఉందని, రైతులందరూ సంతోషంగా ఉన్నారని, ప్రతి గ్రామంలో ప్రతి రైతు పంటకు రెండో సారీ, మూడో సారీ యూరియాను చల్లడం జరిగిందని అన్నారు. 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు ఏమి చేయాలో పాలు పోక యూరియా వేషం వేసుకొని రోడ్ల మీదకి వచ్చి ధర్నాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో రైతులను అరిగోసపుచ్చుకున్నారని, వడ్ల కటింగ్ పేరుతో ఐదు కిలోలు 10 కిలోలు 20 కిలోలు కటింగ్లు పెట్టారని, ఒకవేళ వడగండ్ల వర్షం పడితే సగం సగం మాట్లాడుకునే పరిస్థితి అప్పుడు ప్రభుత్వంలో ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వడ్ల కటింగ్ లేకుండా దించిపిస్తున్నామని, తడిసిన, రంగు మారిన, ముక్కిపోయిన గింజ కటింగ్ లేకుండా రైస్ మిల్ యజమానులతో మాట్లాడి వడ్లు దిగుమతి చేపించడం జరిగిందని అన్నారు. రైతుల కోసం నియోజకవర్గంలో అదనంగా 13 నుండి 1400 మెట్రిక్ టన్నుల యూరియాను దింపి నిల్వ ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం మంచి కార్యక్రమాలను చేపడుతుంటే ఓర్వలేక ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ సంఘం ఖాతాలో ఉన్న దాదాపు మూడు కోట్ల రూపాయలను రైతులకు ఉపయోగపడే విధంగా వినియోగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లరెడ్డి, డిఎం ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**మల్లాపూర్, ప్రభాతవార్త:**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. మండలంలోని చిట్టాపూర్, ముత్యంపేట గ్రామాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇళ్ళు నిర్మిస్తున్న లబ్ధిదారులు త్వరగా పనులు పూర్తిచేయాలనీ, ఏదైనా సమస్యలుంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని లబ్ధిదారులు వినియోగించుకోవాలని సూచించారు. ఇరు గ్రామాలలో పలు ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి, పూర్తిస్థాయిలో త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్, ఇంజనీరింగ్ పంచాయతీ అధికారి లక్ష్మణ్ రావు, హౌసింగ్ పిడి ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జూలపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా

**జూలపల్లి, ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలో గురువారం రామగుండం కమిషనరేట్ పరిధిలోని జూలపల్లి పోలీస్ స్టేషన్ కి వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం సిపి అయినటువంటి అంబర్ కిషోర్ ఝా రావడం జరిగింది. ఇందులో భాగంగా సిబ్బందిని వారు చేస్తున్న డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా పోలీస్ స్టేషన్ లో ఉన్నటువంటి రికార్డులను పరిశీలించారు. దీంతో పాటు పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల పరిశీలించి పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచినారని, రికార్డులను సక్రమంగా మైంటైన్ చేస్తున్నారని ఎస్ఐ ని, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వివిధ సమస్యలు చెప్పడానికి వచ్చిన ఫిర్యాదుదారుల పట్ల మర్యాదతో మెదులుతూ వారి సమస్యలు కూలంకషంగా విని పోలీసుల పరిధిలో ఉన్నంతవరకు పరిష్కరించాలని అంతేకాకుండా సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కేసులను త్వరితగతంగా చేదించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపి వెంట పెద్దపల్లి డిసిపి పి. కరుణాకర్, పెద్దపల్లి ఏసీపి జి. కృష్ణ, సుల్తానాబాద్ సిఐ జి. సుబ్బారెడ్డి, జూలపల్లి ఎస్సై సనత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



